



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 19 సంచిక : 132 | 04-08-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00

## రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్
# శస్త్రచికిత్సలు

### నిమ్స్ వైద్య బృందానికి సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు



హైదరాబాద్,

**నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు.**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందన్నారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రొబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని అన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రొబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందన్నారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని సీఎం ఆకాంక్షించారు.

## ట్రైనీ ఐపిఎస్ ఉదయ్ కస్టడీ కోరుతూ పిటిషన్

హైదరాబాద్,

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృష్ణారెడ్డి కస్టడీ కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఏడు రోజులపాటు కస్టడీకి కోరారు. ఈ కేసులో ఇప్పటికే పోలీసులు కీలక ఆధారాలు సేకరించారు. ఉదయ్‌కృష్ణారెడ్డి



ఫోన్, ల్యాప్‌టాప్‌లను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపారు. మరో ఇద్దరి వాంగ్మూలాలను నమోదు చేశారు. ఈ వ్యవహారంలో ఆర్థిక లావాదేవీల కోణంలోనూ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఇన్‌స్టాలో పరిచయమైన మరో యువతికి ఉదయ్ పెళ్లి ప్రతిపాదనలు పంపినట్లు గుర్తించారు. ఆ యువతి స్టేట్‌మెంట్‌ను ఇప్పటికే పోలీసులు రికార్డు చేశారు. మరోవైపు ఉప్పరపల్లి కోర్టులో ఉదయ్ బెయిల్ పిటిషన్‌పై మధ్యాహ్నం కోర్టు విచారణ చేపట్టనుంది. రేపు విచారణకు వచ్చే అవకాశం ఉంది.



## జార్ఖండ్‌లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్

సమగ్ర విచారణ జరపాలంటూ విద్యార్థుల డిమాండ్

నిరాహారదీక్షకు దిగిన విద్యార్థులు..మద్దతుగా ఆందోళన

ఆందోళనకు మద్దతు తెలిపన కాక్రోచ్ నేత అభిజిత్ దీప్కే

2



## ఈయేడు కుంభవృష్టి వర్షాలు తప్పవు

2

వర్షాలతో ప్రాణనష్టం కూడా ఎక్కువే

రంగం భవిష్యవాణిలో మాతంగి వెల్లడి

## లాల్‌దర్వాజ బోనాలకు అన్ని ఏర్పాట్లు

జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కార్డులు

మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

2



లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటనలు చేశారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు, గుర్తింపు కార్డుల జారీతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ రోజు తెలంగాణ ప్రజలందరికీ శుభదినమని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషా లతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు.

రాష్ట్రంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను సిఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విస్మరించారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. యూత్ డిక్లరేషన్ పేరిట ప్రచారంతో కాంగ్రెస్ ఊదరగొట్టిందని విమర్శించారు. జాబ్‌లు భర్తీ చేయకపోవడంతో ఓ యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడని తెలిపారు. ఈ మేరకు సోమవారం పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో కెటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు.



## నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్

2

ఉద్యోగాల భర్తీ పేరుతో ఆటలాడుకున్నారు

నిరుద్యోగ నియామకాలు, భృతి హామీల విస్మరణ

యువత ఆందోళనలను పట్టించుకోని కాంగ్రెస్

మీడియా సమావేశంలో మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్



2

## విద్యార్థులపై నమోదైన కేసులు వెనక్కి

ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు

సుప్రీంకోర్టుకు వివరించిన కేంద్ర ప్రభుత్వం

జంతర్‌మంతర్ వద్ద గత నెలలో విద్యార్థుల ఆందోళనల సందర్భంగా నమోదైన ఎఫ్ఐఆర్ ల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టింది.

## పోలీస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై అసంతృప్తి

ఇందిరాపార్క్ వద్ద నిరుద్యోగుల మెరుపు ధర్నా

19వేల ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్

హైదరాబాద్,

తెలంగాణలో పోలీస్ ఉద్యోగాల భర్తీ పక్రియపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ నిరుద్యోగ యువత హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ చౌరస్తాలో సోమవారం మెరుపు ధర్నాకు దిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 7,437 పోలీస్ పోస్టుల నోటిఫికేషన్ సరిపోదని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సుమారు 19 వేల పోలీస్ పోస్టుల భర్తీకి మరో సమగ్ర నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ విడుదలలో జరిగిన జాప్యం కారణంగా వేలాది మంది అభ్యర్థులు వయోపరిమితి దాటిపోయారని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.

## నిజామబాద్ జిల్లాలో ఆస్పత్రుల అభివృద్ధి

2

వైద్యరంగం బలోపేతం చేసే విధంగా చర్యలు అధికారులతో సమీక్షించిన మంత్రి దామోదర రాజనర్సింహ



# జార్ఖండ్‌లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్

### సమగ్ర విచారణ జరపాలంటూ విద్యార్థుల డిమాండ్

### నిరాహారదీక్షకు దిగిన విద్యార్థులు..మద్దతుగా ఆందోళన

### ఆందోళనకు మద్దతు తెలిపన కాక్రోచ్ నేత అభిజిత్ దీప్కే

రాంచీ, అక్షరకలం ప్రతినిధి

నీట్ పేపర్ లీక్ నిరసనలతో కొన్నిరోజుల క్రితం దేశ రాజధాని దిల్లీ ఉద్రిక్తంగా మారగా.. ఇప్పుడు ఝార్ఖండ్‌లో అదే పరిస్థితి కనిపిస్తోంది. ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రిలిమినరీ పరీక్షలో అవకతవకలు చోటుచేసుకున్నాయని రాజధాని నగరం రాంచీలో ప్రారంభమైన ఆందోళనలు ఉధృతంగా మారాయి. నియామక పరీక్షను రద్దు చేయాలని, ఆ ఆరోపణలపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని, నియామక వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ విద్యార్థి నాయకుడు దేవేంద్రనాథ్ మహతో ఆదివారం జైపాల్ సింగ్ ముండా స్టేడియంలో నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ ఆందోళనలకు కాక్రోచ్ జనతాపార్టీ మద్దతు ప్రకటించింది. జేపీఎస్సీ పరీక్ష ఫలితాలు గతనెల విడుదలయ్యాయి. తర్వాత ముఖ్యమంత్రిని కలిసి, పేపర్ లీక్‌పై ఆధారాలను సమర్పించాం. కొన్నివారాలుగా నిరసనలు జరుగుతున్నా.. విద్యార్థుల ఆందోళనలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం, జేపీఎస్సీ తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైంది. దాంతో విద్యార్థులు నిరుత్సాహానికి గురవుతున్నారు. వారిలో మనోధైర్యాన్ని నింపేందుకు, మా పోరాటాన్ని ఉధృతం చేసేందుకు నిరాహార దీక్ష ప్రారంభిస్తున్నాను. నిందితులకు శిక్ష పడటమే మా ప్రధాన లక్ష్యం అని స్టేడియంలోని ఆందోళనకారులను ఉద్దేశించి మహతో మాట్లాడారు. పేపర్ లీక్ ఆరోపణలు, నియామక ప్రక్రియలో అవకతవకలు, పాలనాపరమైన లోపాలతో తమ కెరీర్‌కు తీవ్రనష్టం వాటిల్లుతోందంటూ ఆ రాష్ట్రంలోని విద్యార్థులు కొన్ని వారాల క్రితం నిరసనలు ప్రారంభించారు. జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ సీజీఎల్ పరీక్షలకు సంబంధించి ఓఎంఆర్ షీట్ వైరల్ అయిన తర్వాతే ప్రభుత్వం స్పందించిందని ఆందోళనకారులు విమర్శించారు. ఈ పరీక్షల విషయంలో సంస్థాగత మార్పులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. వీరికి సీజేపీ మద్దతు ప్రకటించింది. నిరసనకారులతో మాట్లాడాం. వారికి మేం అండగా ఉంటాం. వారి డిమాండ్లకు మా మద్దతు ఉంటుందని అభిజీత్ దీప్కే ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రిలిమినరీ పరీక్షలో పేపర్ లీకైనట్టు ఆరోపణలు రావడంతో అక్కడి విద్యార్థులు గత కొన్ని రోజులుగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కాక్రోచ్ జనతా పార్టీ తాజాగా ఝార్ఖండ్ విద్యార్థులకు మద్దతు ప్రకటించింది. దేశరాజధాని రాంచీలో ప్రస్తుతం విద్యార్థుల నిరసనలు మిన్నంటాయి. పేపర్ లీక్ ఉదంతంపై దర్యాప్తు జరపాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియం వద్ద విద్యార్థులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. విద్యార్థి నాయకుడు దేవేంద్ర నాథ్ మహాతో ఆదివారం ఆమరణ దీక్ష ప్రారంభించారు. వారాల తరబడి నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని మహాతో ఆరోపించారు. కమిషన్, ప్రభుత్వం తీరుతో విద్యార్థుల మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి తమ డిమాండ్స్‌కు ఆమోదం తెలిపే వరకూ తన దీక్ష కొనసాగుతుందని చెప్పారు. ఇటీవల జరిగిన ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేయాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో టీడీపీఎల్ ద్వారా జరిగిన పరీక్షలను సమీక్షించాలని డిమాండ్ చేశారు. ఎగ్జామ్‌లోనైనా పేపర్ లీక్ జరుగుతూనే ఉందని ఒక విద్యార్థులు మండిపడ్డారు. ఈ విషయాలపై సీఎం హేమంత్ సోరెన్ తమతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

# ఈయేడు కుంభవృష్టి వర్షాలు తప్పవు

### వర్షాలతో ప్రాణనష్టం కూడా ఎక్కువే

### రంగం భవిష్యవాణిలో మాతంగి వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో మాతంగి స్వర్ణలత భవిష్యవాణి(రంగం) వినిపించారు. మీరెవరూ నేను చెప్పింది ఏదీ ఆచరించడం లేదంటూ మాతంగి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడకు నేను సంతోషంగా రాలేదు.. క్రోధంతో వచ్చానని అన్నారు. మీ ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పాలని నిలదీశారు. నా విగ్రహం ప్రతిష్ట చేస్తానని మాట ఇచ్చి జరిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఆపద వచ్చినా.. ప్రమాదం వచ్చినా కాపాడుతున్నానని మాతంగి స్వర్ణలత తెలిపారు. కానీ మీరు చేసే చర్యలే నాకు ఆగ్రహం తెప్పిస్తుందని అన్నారు. వావివరసలు లేకుండా ఘోరాలు జరుగుతున్నాయని.. అలాంటి వారిని వదిలిపెట్టనని అన్నారు. వారిని పాదాల కింద నలిపేస్తానని అన్నారు. ఈ ఏడాది ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాతంగి భవిష్యవాణిలో చెప్పారు. ఈ ఏడాది కుంభవర్షాలు ఉన్నాయని తెలిపారు. అగ్నిప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయని చెప్పారు. ఈ ఏడాది ప్రాణనష్టం భారీగా జరుగుతుందని అన్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కొంతమంది కళ్లు నెత్తికెక్కి ప్రవర్తిస్తున్నారని మాతంగి స్వర్ణలత ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి ప్రవర్తన తనకు సంతోషం కలిగించడం లేదని తెలిపారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర చివరి ఘట్టానికి చేరుకుంది. ఈ ఉత్సవాల్లో భాగంగా రంగం భవిష్యవాణిని మాతంగి స్వర్ణలత వినిపించారు. తాను సంతోషంగా లేనని.. క్రోధంతో వచ్చానని భవిష్యవాణిలో చెప్పారు. ఈ ఏడాది కుంభవృష్టి ఉంది. వర్షాల్లో ప్రజలు కొట్టుకుపోయే పరిస్థితి ఉంది. రంగం భవిష్యవాణితో ఈ బోనాల జాతర ముగియనుంది. ఈ నేపథ్యంలో భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. రంగం అనంతరం అమ్మవారిని అంబారీపై ఊరేగించనున్నారు.

# విద్యార్థులపై నమోదైన కేసులు వెనక్కి

### ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు

### సుప్రీంకోర్టుకు వివరించిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

జంతర్‌మంతర్ వద్ద గత నెలలో విద్యార్థుల ఆందోళనల సందర్భంగా నమోదైన ఎఫ్ఐఆర్ ల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. విద్యార్థులపై నమోదైన కేసులను ముందుకు తీసుకెళ్లబోమన్న తమ హామీకి కట్టుబడి ఉన్నామని ధర్మాసనానికి కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ హామీని అత్యంత బాధ్యతగా అమలు చేయాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం, ప్రభుత్వం కోర్టుకు ఇచ్చిన హామీ కేవలం మాటల్లోనే కాకుండా ఆచరణలోనూ కనిపించాలని పేర్కొంది. గతంలో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా విద్యార్థులపై అనవసరమైన చట్టపరమైన చర్యలు కొనసాగించకూడదని సూచించింది. విద్యార్థులపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని ఇప్పటికే సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే నమోదైన ఎఫ్ఐఆర్‌ల దర్యాప్తు అంశంపై వివాదం కొనసాగుతుండటంతో, ప్రభుత్వం తన హామీని ఎలా అమలు చేస్తుందనే అంశంపై కోర్టు దృష్టి సారించింది. ఇక విద్యార్థుల ఆందోళనలకు నాయకత్వం వహిస్తున్న సీజేపీ మాత్రం ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అన్ని ఎఫ్ఐఆర్‌లను పూర్తిగా ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తోంది. హామీలు అమలు కాకపోతే దేశవ్యాప్తంగా మళ్లీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించింది.

# అసోంలో అమానవీయ ఘటన

### బాలికపై అత్యాచారం..దారుణ హత్య

గౌహతి,

అస్సాంలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. 15 ఏళ్ల బాలిక అత్యాచారానికి గురై, అతి దారుణమైన స్థితిలో ప్రాణాలు కోల్పోయింది. కుటుంబ సభ్యులే ఆమెను గుర్తించలేని స్థితిలో ఇంట్లో శవమై కనిపించిందని పోలీసు వర్గాలు వెల్లడించాయి. అస్సాంలోని హైలాఖాండీ జిల్లాకు చెందిన ఓ బాలిక కుటుంబ సభ్యులతో కలిసి సమీపంలోని బంధువుల ఇంట్లో ఫంక్షన్‌కు వెళ్లింది. అయితే తన కజిన్‌తో గొడవ కారణంగా తిరిగి ఇంటికి వచ్చేసింది. వేడుక అనంతరం వారు ఇంటికి వచ్చేసరికి తమ కుమార్తెను ఆ స్థితిలో చూసి హతాశులయ్యారు. హత్య చేయడానికి ముందు తమ బిడ్డపై అత్యాచారం జరిగిందని వారు ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం ఇచ్చారు.

# లాల్‌దర్వాజ బోనాలకు అన్ని ఏర్పాట్లు


## జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కార్డులు

## మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,



లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటనలు చేశారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు, గుర్తింపు కార్డుల జారీతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ రోజు తెలంగాణ ప్రజలందరికీ శుభదినమని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఈసారి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కొంత ఒత్తిడి ఏర్పడినా, దర్శనాలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేశారని చెప్పారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని వారు కోరిన విషయాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో జోగినిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, వారికి గుర్తింపు కార్డులు జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. అలాగే మున్సిపల్ ఎన్నికల్లో వారిని కో-ఆప్షన్ సభ్యులుగా తీసుకునే దిశగా కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అమ్మవారికి సేవ చేసే వారికి మూడు శాఖల సమన్వయంతో లాల్‌దర్వాజా బోనాల సందర్భంగా మరింత మెరుగైన ఏర్పాట్లు చేస్తామని, జోగినిలకు అధికారిక గుర్తింపు కల్పించే అంశంపై సంబంధిత మంత్రితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.



# నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్

### ఉద్యోగాల భర్తీ పేరుతో ఆటలాడుకున్నారు

### నిరుద్యోగ నియామకాలు, భృతి హామీల విస్మరణ

### యువత ఆందోళనలను పట్టించుకోని కాంగ్రెస్

### మీడియా సమావేశంలో మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను సిఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విస్మరించారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. యూత్ డిక్లరేషన్ పేరిట ప్రచారంతో కాంగ్రెస్ ఊదరగొట్టిందని విమర్శించారు. జాబ్‌లు భర్తీ చేయకపోవడంతో ఓ యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడని తెలిపారు. ఈ మేరకు సోమవారం పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో కెటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 20వేల పోలీసు ఉద్యోగాల ఖాళీలు ఉంటే.. 7 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడమేంటన్నారు. ఉద్యోగాలు అడిగితే ఎండ్రిన్ తాగి చావాలని.. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను క్రిమినల్ వేస్ట్ అని సీఎం అంటున్నారు. ముఖ్యమంత్రి బాధ్యత లేకుండా మాట్లాడు తున్నారని మండిపడ్డారు. సీఎం వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించరా..? యూత్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ 24 హామీలు ఇచ్చి ఒక్కటైనా నెరవేర్చిందా..? అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న రేవంత్‌రెడ్డే క్రిమినల్ వేస్ట్ అంటూ విమర్శలు గుప్పించారుఉ. సీఎం రేవంత్ రెడ్డి ఏం చదివారో కూడా నాకు డౌటే. ఆయన ఎన్నికల నామినేషన్ పత్రం సొంతంగా నింపుకోగలరా?. ఆయన ఒక్క ఇంటర్వ్యూకైనా వెళ్లారా..?‘ అని కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో యువత తీవ్ర నిరాశలో ఉందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉద్యోగ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలోని యువత ఒక రకమైన నిర్వేదంలో ఉందన్నారు. దేశ రాజకీయాలను గమనిస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ విషయం అర్థమవుతోందని.. ఎన్నికల సమయంలో యువతను వాడుకోవడం కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు అలవాటుగా మారిందన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ను ప్రస్తావిస్తూ.. రెండేళ్ల క్రితం కూడా ఉద్యోగాల భర్తీపై హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రచార సభల్లో ఇచ్చిన హామీలకు విలువ లేకపోయినా, కనీసం శాసనసభలో ఇచ్చిన మాటకైనా విలువ ఉండాలని అన్నారు. ఇటీవల ఖమ్మంలో వేణు అనే విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటనను ప్రస్తావించిన కేటీఆర్.. అతడు రాసిన సూసైడ్ నోట్‌లో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు చేరే వరకు షేర్ చేయాలని పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. ఆ లేఖలో తమను కూడా ప్రస్తావించారని, అయితే అది సాధారణ సూసైడ్ నోట్ కాదని, కాంగ్రెస్ ప్రభుత్వంపై రాసిన చార్జ్‌షీట్‌లాంటిదని అన్నారు. అశోక్‌నగర్‌లో రాహుల్ గాంధీ ఇచ్చిన ఉద్యోగ హామీలను గుర్తు చేస్తూ.. ఉద్యోగాలు ఇవ్వకపోతే రాహుల్ గాంధీ ఇప్పుడు తెలంగాణకు ఎందుకు రావడం లేదు.? ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో అక్కడికి వెళ్లరు.. కానీ తమ ప్రభుత్వం లేని రాష్టాల్లో మాత్రం రాజ్యాంగ పుస్తకం పట్టుకుని తిరుగుతారంటూ విమర్శించారు. చివరగా ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిజామబాద్ జిల్లాలో ఆస్పత్రుల అభివృద్ధి

### వైద్యరంగం బలోపేతం చేసే విధంగా చర్యలు

### అధికారులతో సమీక్షించిన మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్,

నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రుల మౌలిక వసతుల అభివృద్ధి, కొత్త భవనాల నిర్మాణం, వైద్య పరికరాల అందుబాటు, అవసరమైన సిబ్బంది నియామకం, పెండింగ్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నిజామాబాద్ ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. నిజామాబాద్ జిల్లాలో ఆరోగ్య సేవల పనితీరుపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సచివాలయంలో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో పాటు జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీ, జనరల్ ఆస్పత్రి పనితీరు, రోగులకు అందుతున్న వైద్య సేవలు సహా సిబ్బంది అందుబాటు, అత్యవసర సేవల నిర్వహణ వంటి అంశాలపై మంత్రి విస్తృతంగా చర్చించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు(సీహెచ్‌సీలు), సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు అందుతున్న సేవల నాణ్యత, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణపై అధికారులను ప్రశ్నించి అవసరమైన సూచనలు చేశారు.

# కోమటిరెడ్డి రాజకీయ వైరాగ్యం

### ఆయన మాటలపై జిల్లా రాజకీయాల్లో చర్చ

### ఓటమి భయంతోనే ఈ వ్యాఖ్యలని బిఆర్ఎస్ విమర్శలు



నల్లగొండ,

నల్లగొండ జిల్లా రాజకీయాల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర కలకలం రేపుతున్నాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడంపై ఆయన స్పందిస్తూ తన మనసులోని మాటను బహిరంగంగా వెల్లడించారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని నల్లగొండ ప్రజలు మాట ఇస్తేనే తాను పోటీ చేస్తానని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. ప్రజల నుంచి అలాంటి గ్యారెంటీ లేదా హామీ లభించకపోతే తాను ఎన్నికల బరి నుంచి తప్పుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, రాబోయే ఎన్నికల్లో తాను స్వయంగా ప్రచారానికి రాకపోయినా, నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని, అందించిన సేవలను చూసి ఓట్లేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో చర్చగా మారాయి. అయితే ఓటమి భయంతోనే కోమటిరెడ్డి ముందే జాగ్రత్త పడుతున్నారని బిఆర్ఎస్ నేతలు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎలాగూ గెలవదని, మళ్లీ అధికారంలోకి రావడం కాదుకదా, ఒక్కో నేతకు డిపాజిట్లు కూడా దక్కవని వ్యాఖ్యానించారు. అయితే సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించినప్పటికీ తనకంటూ సొంత ఇల్లు లేదా అదనపు ఆస్తులేవీ లేవని ఈ సందర్భంగా కోమటిరెడ్డి తెలిపారు. తాను ఇప్పటికీ అద్దె ఇంట్లోనే ఉంటున్నానని, కేవలం పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన భూమి మాత్రమే తనకు ఉందని వివరించారు. అధికారంలో ఉన్నా లేకున్నా తన జీవితం పూర్తిగా ప్రజాసేవకే అంకితమని, స్వార్థ రాజకీయాలకు తాను దూరమని పునరుద్ఘాటించారు. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే తన లక్ష్యమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. ఎస్ఎల్బీసీ సొరంగం మార్గం ద్వారా రెండు పంటలకు నీరు ఇచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. కంచనపల్లి గ్రామాన్ని మోడల్‌గా అభివృద్ధి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. దోమలపల్లి గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తామని తెలిపారు. మూడేళ్లు నల్గొండ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. వారానికి రెండు రోజుల పాటు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# మహంకాళి ఆలయం వద్ద జోగినిలకు అవమానం

### జోగినిలను అడ్డుకోవడంపై ఆలయం ముందు ఆందోళన

### ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపడ్డ జోగిని శ్యామల

హైదరాబాద్,

: ఉజ్జయిని మహంకాళి ఆలయంలో అధికారుల నిర్లక్ష్యంపై జోగిని శ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరం వచ్చినప్పుడే జోగినిలను ప్రభుత్వం గుర్తు చేసుకుంటుందని ధ్వజమెత్తారు. బోనాల సందర్భంగా జోగినిలకు కనీస ఏర్పాట్లు కూడా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆలయ సిబ్బంది జోగినిలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల అత్యుత్సాహం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని జోగిని శ్యామల ఆగ్రహించారు. ఉదయం నుంచే గేట్ల వద్ద పోలీసులు జోగినిలను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా జోగినిలను అవమానించారని దుయ్యబట్టారు. ఆలయ కమిటీ జోగినిలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు కనీసం జోగినిలని అని కూడా చూడకుండా బయటకు ఎందుకు నెట్టేశారని ప్రశ్నించారు. జోగినిలకు గౌరవం, ప్రత్యేక ఏర్పాట్లు కల్పించాలని ప్రభుత్వాన్ని జోగిని శ్యామల కోరారు. ఈ క్రమంలో ఉజ్జయిని మహంకాళి ఆలయం ముందు జోగినిలు సోమవారం ధర్నా చేపట్టారు. ఆదివారం బోనాల వేడుకల్లో జోగినిలను అవమానపరిచారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే జోగిని శ్యామలను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు జోగినిలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

# తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించాలి.. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ



**కరీంనగర్, ఆగస్టు 3 (అక్షర కలం):**

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. ఈనెల 7 వరకు నిర్వహించనున్న వారోత్సవాల పోస్టర్‌ను అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించడం, పుట్టినప్పటి నుంచి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు ఇవ్వడం, రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించడం వల్ల శిశువుకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో గర్భిణీలు, బాలింతలకు కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు స్వయం సహాయక సంఘాలు, ప్రజాప్రతినిధుల సహకారంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, పాల్గొన్నారు.

# కోరుట్ల బురుజుగడి పరిరక్షించాలని కోరుతూ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే సంజయ్

**జగిత్యాల/కోరుట్ల ఆగస్టు 3 (అక్షర కలం)**



అస్తిత్వానికి, చరిత్రకు ప్రతీకగా నిలిచిన బురుజుగడిపై కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కోరుతూ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు ఫిర్యాదు చేసిన కొడుకు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని బురుజుగడి పరిరక్షించాలని 11వ శతాబ్దానికి చెందిన అరుదైన మెట్ల బావి ఈ గడిలోనే ఉందని, కోరుట్ల గ్రామదేవత మైసమ్మ ఆలయం కూడా ఇదే ప్రాంగణంలో ఉందని తెలిపారు. రాష్ట్రంలోనే అరుదైన చారిత్రక కట్టడాల్లో ఇది ఒకటని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ చారిత్రక గడిపై కబ్జాదారుల కన్ను పడిందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదని, అందుకే ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. మున్సిపల్ కౌన్సిలర్లు కోరినా వీఎల్టీలను రద్దు చేయడం లేదని విమర్శించారు. బురుజుగడిలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టినా సహించబోమని, ఇంతకాలం సంయమనంతో ఉన్నప్పటికీ అవసరమైతే వాటిని కూల్చివేస్తామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని

జగిత్యాల / మెట్‌పల్లి ఆగస్టు 3 (అక్షర కలం) పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనీకేల నవీన్ డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ నాయకులతో కలిసి కళాశాలను సందర్శించిన ఆయన విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళాశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తరగతి గదుల్లో నాగుపాములు, విషపురుగులు సంచరిస్తుండటంతో పాటు విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని, వర్షం పడితే తరగతి గదుల్లోకి నీరు చేరి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కళాశాలకు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో ప్రధాన ప్రవేశ మార్గం వర్షపు నీటితో నిండిపోతుందని, పక్కనే ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ కారణంగా ప్రమాదకర పరిస్థితులు నెలకొంటున్నాయని తెలిపారు. కిటికీలు, తలుపులు లేకపోవడంతో రాత్రి వేళల్లో కళాశాల ప్రాంగణం అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారుతోందని ఆరోపించారు. విద్యార్థుల భద్రత, మౌలిక వసతుల కల్పనపై జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మెట్‌పల్లి ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు జుంగుల అనిల్ గౌడ్, బత్తుల జగదీశ్వర్, ఐటీ సెల్ కన్వీనర్ పాసుకుంటి శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు లోలపు అనిల్, భోగ దత్తు, గుంటుక హనుమాన్లు, సంస్కృత విభాగం కన్వీనర్ శ్రీధర్ ఆచారి, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శులు భీమ్నాథ్, విజయ్ శేఖర్, శంభోజి వివేక్ తదితరులు పాల్గొన్నారు.



# మలేరియా డెంగ్యూ లాంటి సీజనల్ వ్యాధులు రాకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలి.--- జిల్లా కలెక్టర్ హైమావతి

అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 : మలేరియా, డెంగ్యూ లాంటి సీజనల్ వ్యాధులు రాకుండా అన్ని గ్రామాలలో ముందస్తుగా పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హైమావతి మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో ఐదు డెంగ్యూ వ్యాధులు నమోదయ్యాయని వాటి సంఖ్య పెరగకుండా వాటిని నిరోధించేందుకు అన్ని గ్రామాలు మున్సిపాలిటీలలో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించేలా చూడాలన్నారు. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రెండు రోజులు కచ్చితంగా డ్రై డే కార్యక్రమాలు నిర్వహించి వర్షం నీరు నిలువ లేకుండా చూడాలన్నారు. పంచాయతీ శాఖ సహకారంతో ఈనెల 4వ తేదీ మంగళవారం రోజు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి నిలువ నీరు లేకుండా చూసుకోవాలని చెత్తాచెదారం తొలగించాలని అన్నారు. డెంగ్యూ వ్యాధి నమోదైన జిల్లాలోని గ్రామాలలో వెంటనే డోర్ టు డోర్ ఫీవర్ సర్వే నిర్వహించి, ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# వేణుకుమార్ కుటుంబానికి నామ ట్రస్ట్ ద్వారా రూ.50 వేల ఆర్థిక సాయం

## దయచేసి నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడొద్దు - మాజీ ఎంపీ నామ విజ్ఞప్తి

## బాధిత కుటుంబాన్ని ఆదుకున్న మాజీ ఎంపీ నామను అభినందించిన యువత

**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో:**



రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్స్ నోటిఫికేషన్లు విడుదల చేయడం లేదని ఆవేదనతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ముదిగొండ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన నిరుద్యోగ యువకుడు జీ. వేణుకుమార్ ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆదివారం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆస్పత్రికి వెళ్లి వేణుకుమార్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన విషయం తెలిసిందే. పరామర్శ సందర్భంగా వేణుకుమార్ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న నామ చలించిపోయి తన నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రూ.50 వేల రూపాయలు సోమవారం మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, ట్రస్ట్ ప్రతినిధి కనకమేడల సత్యనారాయణ చేతుల మీదుగా వేణుకుమార్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆదివారం వేణుకుమార్ నాయనమ్మకు ధైర్యం చెబుతూ "నేను అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చిన నామ, చెప్పిన మాటను నిలబెట్టుకుంటూ పరామర్శించిన మరుసటి రోజే ఆర్థిక సాయం అందించడం విశేషం. క్లిష్ట సమయంలో నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ బాధిత కుటుంబానికి అండగా నిలిచింది. నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని నామ పేర్కొన్నారు. సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని, నిరుద్యోగ యువత ధైర్యంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. ఆపద సమయంలో అండగా నిలిచి వెంటనే ఆర్థిక సహాయం అందించిన నామకు వేణుకుమార్ కుటుంబ సభ్యులు, నిరుద్యోగ యువత కృతజ్ఞతలు తెలిపారు.

### వేణుకుమార్ ఒక్కడి సమస్య కాదు.. లక్షలాది నిరుద్యోగుల ఆవేదన: కమల్‌రాజు

ఈ సందర్భంగా కమల్‌రాజు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను నమ్మించి మోసం చేస్తోందని విమర్శించారు. 31 నెలల పాలనలో ఇచ్చిన హామీల్లో ఒక్కదానినీ పూర్తిగా అమలు చేయలేదని ఆరోపించారు. వేణుకుమార్ ఆత్మహత్యాయత్నం నిరుద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని, నిరుద్యోగులు పడుతున్న వేదనకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వేణుకుమార్ కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు వారి నామా ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయాన్ని అందజేసినట్లు తెలిపారు. కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, వేణుకుమార్ కోలుకున్న అనంతరం అతనికి అవసరమైన కోచింగ్‌తో పాటు ఇతర అవసరాల్లోనూ బీఆర్ఎస్ పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, తక్షణమే గ్రూప్స్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం వేణుకుమార్ ఒక్కరి సమస్య కాదని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది నిరుద్యోగుల సమస్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి ప్రసాద్‌రావు, గడ్డం వెంకటేశ్వర్లు, వాకదాని కోటేశ్వరరావు, పెనుగొండ కొండలు, నామ వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు, బీఆర్ఎస్ యువజన నాయకులు రేగళ్ల కృష్ణప్రసాద్, పగడాల రవికుమార్, షారుఖ్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేణుకుమార్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# వైద్య కళాశాల, యంగ్ ఇండియా స్కూల్ పనులు వేగవంతం చేయాలి...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**వైద్య కళాశాల పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు సిద్ధం చేయాలి**

**హాస్టళ్లు సెప్టెంబర్‌లో, అడ్మిన్ బ్లాక్ అక్టోబర్‌లో, అన్ని పనులు డిసెంబర్ నాటికి పూర్తి చేయాలి**

**వచ్చే విద్యా సంవత్సరం నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు అందుబాటులో ఉండాలి**

**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో:**



ప్రభుత్వ వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. సోమవారం రఘునాథపాలెంలోని ప్రభుత్వ వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, సిపి సునీల్ దత్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను దశలవారీగా పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక (షెడ్యూల్) సిద్ధం చేయాలని సూచించారు. వైద్య కళాశాల ప్రహరీ గోడ, హాస్టల్, అంతర్గత రహదారులు పూర్తి చేయాలని, అవసరమైన నిర్మాణ పనులకు సంబంధించిన రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కు నిరంతరం ఫాలోఅప్ చేసి త్వరితగతిన ఆమోదాలు పొందాలని అధికారులను ఆదేశించారు. బాలికల హాస్టల్ నిర్మాణాన్ని సెప్టెంబర్ 1 నాటికి పూర్తి చేయాలని, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహతో టెలిఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనుల పూర్తి కోసం అదనంగా రూ. 64 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయని, ప్రధానంగా విద్యుత్, మౌళిక సదుపాయాల పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని, నిధులు మంజూరైతే పూర్తి చేసి కళాశాలను ప్రారంభించే అవకాశం ఉంటుందని వివరించారు. ముందుగా గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌కు సంబంధించిన విద్యుత్ పనులను పూర్తి చేసి విద్యార్థుల వినియోగానికి సిద్ధం చేయాలని, సెప్టెంబర్‌లో హాస్టళ్ల నిర్మాణం, అక్టోబర్‌లో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ పనులు పూర్తి చేసి, డిసెంబర్ చివరి నాటికి అన్ని నిర్మాణాలను పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మంలో ముఖ్యమంత్రి కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో అప్పటిలోగా అన్ని పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. నిర్మాణ పనులకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే జిల్లా కలెక్టర్, తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి వైద్య కళాశాల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి, మొత్తం 17 బ్లాకులు, పేరెంట్స్ లాంజ్, కిచెన్, డైనింగ్ హాల్‌తో పాటు అన్ని నిర్మాణాలను నాణ్యతతో పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా హాస్టళ్లు, అకడమిక్ బ్లాకులు, అంతర్గత రహదారులు, ఇతర మౌళిక సదుపాయాల పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాన్ని పూర్తిచేసి సంబంధిత శాఖకు అప్పగించాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా అన్ని పనులను సమయానికి పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, విద్యుత్ శాఖ ఎస్‌ఈ శ్రీనివాస చారి, ఆర్డీఓ శ్రీనివాస్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, వైద్య శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బలమైన భవిష్యత్తుకు తల్లిపాలే పునాది....

## - ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను విజయవంతం చేయాలి....

## - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

**మెదక్, ఆగస్టు 03(అక్షరకలం):-**




ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రతిమాసింగ్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల ఉత్సవాల పోస్టర్స్ ను అదనపు కలెక్టర్ నగేష్ తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి తల్లి తన బిడ్డకు జన్మనిచ్చిన గంటలోపే తల్లిపాలు అందించాలని తెలిపారు. తల్లిపాలు శిశువుకు సురక్షితమైనవి, స్వచ్ఛమైనవి, పోషక విలువలు కలిగినవని, శిశువు ఆరోగ్యవంతంగా ఎదగడానికి తల్లిపాలే బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం తల్లిపాలు ఎంతో అవసరమని, కనీసం ఆరు నెలల నుంచి ఒక సంవత్సరం వరకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని సూచించారు. తల్లిపాలు అందించడం ప్రతి బిడ్డ హక్కు అని, ప్రతి తల్లి తన మాతృత్వ బాధ్యతను గుర్తించి పిల్లలకు తల్లిపాలు అందించాలని కోరారు. తల్లులు తీసుకునే పోషకాహారం ద్వారానే స్వచ్ఛమైన పాలు బిడ్డలకు అందుతాయని, దీంతో పిల్లలు ఆరోగ్యంగా, దృఢంగా ఎదుగుతారని తెలిపారు. బలమైన బాల్యానికి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తల్లులను ప్రోత్సహించి, ప్రతి శిశువుకు తల్లిపాలు అందేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. తల్లులందరికీ ప్రపంచ తల్లి పాల వారోత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ నగేష్ డీ డబ్ల్యూ హేమ భార్గవి, డిసి. హెచ్. ఎస్ శివదయాల్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, ఏ ఎం ఓ రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గణేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# మినీ స్టేడియంతో యువతకు కొత్త అవకాశాలు

## నంగునూరు చిన్న కోడూరు లకు మినీ స్టేడియములు మంజూరు చేయాలి

## చిన్న కోడూరు ఏఎంసి చైర్మన్ మీసంమహేందర్,,నంగునూరు ఏఎంసి చైర్మన్ దేవులపల్లి యాదగిరి

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 03:**

సిద్ధిపేట జిల్లా నంగునూరు, చిన్నకోడూరు మండలాలలో యువతలో క్రీడల పట్ల అపారమైన ఆసక్తి, ప్రతిభ ఉన్నప్పటికీ, సరైన క్రీడా మౌలిక వసతులు లేక వారు తమ ప్రతిభను పూర్తిస్థాయిలో ప్రదర్శించలేకపోతున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ దేవులపల్లి యాదగిరి తెలిపారు. ఈ నేపథ్యంలో నంగునూరు మండల కేంద్రంలో మరియు చిన్నకోడూరు మండలంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన మినీ స్టేడియంను తక్షణమే మంజూరు చేయాలని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్యశాఖ, క్రీడలు మరియు యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని కలిసి వినతిపత్రం సమర్పించారు. నంగునూరు మండలం మరియు చిన్న కోడూరు మండలంలు గ్రామీణ ప్రాంతమైనప్పటికీ ఇక్కడి యువత కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, అథ్లెటిక్స్, ఖోఖో తదితర క్రీడల్లో మంచి ప్రతిభ కనబరుస్తున్నారని వివరించారు. అనేక మంది జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే సామర్థ్యం కలిగి



ఉన్నప్పటికీ, సాధనకు తగిన మైదానం లేకపోవడం వల్ల వెనుకబడుతున్నారని పేర్కొన్నారు. గ్రామీణ క్రీడాకారులకు పెద్ద లోటు - సరైన మైదానం లేక ఇబ్బందులుప్రస్తుతం క్రీడాకారులు పాఠశాల మైదానాలు, ఖాళీ స్థలాలు లేదా వ్యవసాయ భూముల అంచుల్లోనే సాధన చేయాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో సాధన పూర్తిగా నిలిచిపోతుండగా, వేసవిలో తాగునీరు, విశ్రాంతి వంటి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని వినతిపత్రంలో వివరించారు. ఫలితంగా ప్రతిభ ఉన్న అనేక మంది యువకులు క్రీడలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మినీ స్టేడియంతో యువతకు కొత్త అవకాశాలు

నంగునూరులో మరియు చిన్న కోడూరు లలో మినీ స్టేడియములు ఏర్పాటు అయితే మండల స్థాయి క్రీడా పోటీలు, శిక్షణా శిబిరాలు, పాఠశాలల మధ్య పోటీలు, యువజన కార్యక్రమాలు నిర్వహించేందుకు అనువైన వేదిక ఏర్పడుతుందని తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ఇది కీలకంగా మారుతుందని అభిప్రాయపడ్డారు.

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలే బాట

ప్రస్తుత కాలంలో యువత మొబైల్ ఫోన్లు, డిజిటల్ వినోదాల వైపు ఎక్కువగా ఆకర్షితమవుతున్న పరిస్థితుల్లో, క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా వారిని శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాల వైపు మళ్లించవచ్చని యాదగిరి పేర్కొన్నారు. క్రీడలు కేవలం పతకాలు సాధించే సాధనం మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కూడా బలమైన పునాది అని అన్నారు.

మంత్రి స్పందన సానుకూలం

వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి వాకిటి శ్రీహరి సమస్యను సానుకూలంగా పరిశీలించి, రెండు మండలలకు అవసరమైన వివరాలు తక్షణమే సేకరించాలని, తన వ్యక్తిగత కార్యదర్శి (పీఎస్)ను ఆదేశించినట్లు తెలిపారు. నంగునూరు మరియు చిన్నకోడూరు లలో మినీ స్టేడియములు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనను ప్రాధాన్యంతో పరిశీలించాలని సూచించినట్లు సమాచారం.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ఉత్తరాంధ్రకు మణిహారం భోగాపురం !

పోర్టులు, ఎయిర్‌పోర్టులు, సువిశాల సముద్రతీరం కలిగి ఉండడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కలసి వచ్చే అంశం. రోడ్లు గ్రామాలను అనుసంధానిస్తే, రైల్వేలు పరిశ్రమలను కలుపుతాయి. ఓడరేవులు దేశాల మధ్య వ్యాపారాన్ని విస్తరిస్తే, విమానాశ్రయాలు ప్రపంచ స్థాయి అవకాశాలను ముంగిట్లోకి తీసుకొస్తాయి. నేటి గ్లోబల్ ఎకానమీలో అంతర్జాతీయ స్థాయి ఏవియేషన్ రవాణా వ్యవస్థ ఉంటేనే విదేశీ పెట్టుబడులు, పర్యాటకం, పారిశ్రామిక ఎగుమతులు, రియల్ ఎస్టేట్, ఉద్యోగావకాశాలు విస్తరిస్తాయి. దీంతో అభివృద్ధి వేగంగా సాగడానికి దోహదపడుతుంది. ఎపిలో అనేక సహజ వనరులు ఉన్నప్పటికీ గతంలో నిర్లక్ష్యం చేశారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చాక అనేక రంగాల్లో అభివృద్ధి కళ్లకు కనిపిస్తోంది. ఓ వైపు భోగాపురం ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వచ్చింది. ప్రధాని మోడీ దీనిని ప్రారంభించడం ద్వారా ఉత్తరాంధ్ర కు గేట్‌వేను తెరిచారు. అమరావతలి రాజధాని నిర్మాణం కూడా శరవేగంగా సాగుతోంది. అలాగే పోలవరం పూర్తి కావస్తోంది. ఇవన్నీ నిజానికి జగన్ హచయాంలోనే పూర్తి కావాల్సిన ప్రాజక్టులు. కానీ జగన్ నిర్లక్ష్యం కారణంగా వీటిని పక్కన పెట్టారు. మనమెంతకాలం ఉంటామన్నది పక్కన పెట్టి అభివృద్దిలో మనదైన ముద్ర వేస్తే చిరకాలం ప్రజలు గుర్తుంచుకుంటారు. దశాబ్దాలుగా విశాఖపట్నం ఉత్తరాంధ్రకు ఆర్థిక, వాణిజ్య కేంద్రంగా వర్ధిల్లుతున్నా, ప్రస్తుతం ఉన్న విశాఖ విమానాశ్రయం పూర్తిస్థాయి పౌర విమానాశ్రయం కాదు. ఇది నావల్ డాక్ వారి విమానాశ్రయం కావడంతో చంద్రబాబు భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయా నికి నిర్ణయించారు. విశాఖ పట్టణానికి ఇది దగ్గరగా ఉండడ, ఉత్తరాంధ్రకు కూడా కలసి వచ్చే అంశం. విశ్యాఖ పూర్తిస్తాయి విమానాశ్రయం కాకపోవడంతో ప్రముఖ ఎయిర్‌లైన్స్ సంస్థలు విశాఖకు తగినన్ని సర్వీసులు నడపలేక పోయాయి. విశాఖపట్నం ఐటీ, ఫార్మా, వైద్యం, విద్య పర్యాటక రంగాల్లో అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా ఎదుగుతున్న వేళ, ఒక పూర్తిస్థాయి పౌర అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం ఏర్పడింది. అందుకే ఎపి విభజన తరవాత చంద్రబాబు భోగాపురం కోసం నిర్ణయించారు. 2014లో విశాఖ సమీపంలోని భోగాపురాన్ని గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి అనువైన ప్రాంతంగా గుర్తించారు. 2019 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. కేవలం విమానాశ్రయమే కాకుండా ఏరోసిటీ, విమానాల మరమ్మతులు, పైలట్ శిక్షణ కేంద్రాలతో కూడిన లాజిస్టిక్స్ హబ్‌గా దీనిని డిజైన్ చేశారు. భూసేకరణ చేపట్టి, ఇళ్లు కోల్పోయిన 390 కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీతో పాటు ప్రత్యేక కాలనీలు నిర్మించారు. అన్నింటికి మించి రామ్మోహన్ నాయుడును ఎన్‌డిఎలో పౌర విమానయాన శాఖ మంత్రిగా నియించయుకోవడం ద్వారా పనులు చకచకా చేయించుకోగలిగారు. చంద్రబాబు సిఎంగా కొనసాగివుంటే 2019లోనే ఇది పూర్తయ్యేది. దాదాపు 12 ఏళ్ల తరవాత మళ్లీ రెండోదఫా చంద్రబాబు అధికారంలోకి వచ్చాక భోగాపురం వేగం పుంజుకుని చకచకా పనులు పూర్తి చేసుంది. ఇలా చరిత్రలో 2026 ఆగస్టు 1 నూతన అధ్యాయానికి నాంది పలికింది. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, భోగాపురంలో నిర్మించిన 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని' ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేయడం విశేషం. సాధారణంగా విమానాశ్రయాలు రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. కానీ కొన్ని ప్రాజెక్టులు మాత్రమే ఒక ప్రాంత ఆర్థిక రూపురేఖలను పూర్తిగా మార్చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సరిగ్గా అటువంటి ప్రాజెక్టే! మౌలిక సదుపాయాల కల్పన ఏ ప్రాంత ఆర్థికాభివృద్ధికైనా పునాది వంటిది. ఈ ఆలోచనా సరళితోనే కూటమి ప్రభుత్వం భోగాపురం విమానాశ్రయాన్ని అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దింది. నిజానికి ఇది 2019లోపే పూర్తయి వుంటే పరిస్తితి మరోలా ఉండేది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ మౌలిక వసతుల విప్లవంలో భోగాపురం ప్రాజెక్టు ఒక మచ్చుతునక! జాతీయ రహదారులు, రైల్వేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టుల అనుసంధానం ద్వారా దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే క్రమంలో ఇది మరో చరిత్రాత్మక విజయం. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు భోగాపురం అనేది కేవలం ఒక కనెక్టివిటీ మాత్రమే కాదు. ఆత్మవిశ్వాసానికి, సరికొత్త అవకాశాలకు, ఉన్నత ఆశయాలకు సంకేతం. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్‌కు, పారిశ్రామిక ఆవిష్కరణలకు ఉత్తరాంధ్ర ఇప్పుడు చిరునామాగా నిలవనుంది. 2024లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఈ ప్రాజెక్టు మళ్లీ శరవేగంగా పట్టాలెక్కింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించగా, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు క్షేత్రస్థాయిలో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ రాత్రింబవళ్లు పనులు జరిగేలా చర్యలు తీసుకున్నారు. సుమారు రూ.4,700 కోట్ల భారీ వ్యయంతో 2,700 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో నిర్మించిన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే అత్యంత ఆధునిక



గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టులలో ఒకటి. ఇక్కడ నిర్మించిన 3.8 కిలోమీటర్ల సుదీర్ఘ 'కోడ్ 4ఈ' రన్‌వే ద్వారా భారీ అంతర్జాతీయ విమానాలు కూడా సునాయాసంగా ల్యాండ్ అవుతాయి. ప్రాథమికంగా ఏడాదికి 60 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించేలా ఈ టెర్మినల్ రూపుదిద్దుకుంది. ప్రకృతి విపత్తులను సైతం తట్టుకునేలా అత్యున్నత ప్రమాణాలతో దీనిని నిర్మించారు. ఈ విమానాశ్రయం అందుబాటులోకి ర ఆవడంతో ఉత్తరాంధ్రలోని ఫార్మా, సీఫుడ్, పండ్లు, పూలు, వస్త్ర పరిశ్రమల ఎగుమతులకు అవకాశాలు పెరగడంతో పాటు యువతకు పెద్ద ఎత్తున ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

# బతుకు దైన్యం... అయినా తప్పని జీవన పోరాటం

## ప్రభుత్వం ఉద్యోగ అవకాశం కల్పించాలి,ఇది ఓ ఆశా వర్కర్ కోరం మంగమ్మ కన్నీటి వ్యధ...

**అక్షర కలం/ పినపాక.**

అంగవైకల్యం శరీరానికి తప్ప మనసుకు లేదు...సేవా దృక్పథం ఆమెకు సొంతం.జబ్బుతో బాధపడే అభాగ్యులకు ఆమె ఇచ్చే మందులు బాగు చేస్తాయని ఆశించే వారిని వమ్ము చేయకుండా అక్కున చేర్చు కునే ఆశా వర్కర్ కోరం మంగమ్మ కన్నీటి వ్యధ.మణుగూరు బాపన కుంట ప్రాంతానికి చెందిన ఆదివాసి కోరం రుక్మిణి సూరయ్య దంపతులకు ఐదుగురు కూతుర్లు,అందులో పెద్ద కూతురు మంగమ్మ.అభం శుభం తెలియని చిన్నతనంలోనే పోలియో మహమ్మారికి బలై అంగవైకల్యం చెందింది. తల్లి తండ్రి కూలీ నాలీ పనులు చేస్తేనే రోజు గడిచే పరస్థితి అంత దయనీయ స్థితుల్లో ఉన్న ఆ కుటుంబానికి వెలుగులు నింపే కాంతిలా మంగమ్మ తోడై కాయకష్టం చేసుకుంటు,చదువుల తల్లి సరస్వతి దేవి మంగమ్మను వరించి చదువు తూ అదే ప్రాంతంలో ఆశ వర్కర్ గా చేరి గత 24 సంవత్స రాలుగా ప్రజలకు నిత్యం సేవలు చేస్తుంది. అయినా చదువును ఆపకుండా ప్రస్తుతం ఎం ఏ, బీఈడీ చేసి, ఉద్యోగం కోసం టెట్ ఎక్సమ్ రాసి క్వాలిఫై అయింది.ఇప్పుడు కోరం రుక్మిణి సూరయ్య దంపతు లకు, ఆ కుటుంబానికి పెద్దదిక్కుగా నిలిచింది మంగమ్మ. బాపన కుంట,శివలింగ పురం, మనుగురు, రాజుపేట,విఠల్ రావు నగర్ ప్రాంత వాసులకు ఆమె ఒక అపురూప సేవ దర్పణం. సేవకోసం ఆమె జీవితాన్ని అర్పితం చేసింది.కోరం మంగమ్మ నిజం మాట్లాడే ధైర్యం,ఆమె మీద ఆమెకు ఆత్మవిశ్వాసం అమోహం.వీది చేసిన వింత సమరంలో ఆమె ఒక దివ్యంగు రాలు అయినప్పటికీని అను నిత్యం దేహాన్ని బాధించే శారీరక సమస్య దశాబ్దాలుగా వేదిస్తున్న ఇతరులకు తెలియకుండా తనలో తానే పైకి నవ్వుతూ,అందరిని నవ్విస్తూ తన బాధను మర్చి పోవడం కోసం నిగ్రహ శక్తిని కలిగి ఉండడం అక్షరం కలిగి స్తుంది. ఒక కాలికి శాస్త్ర చికిత్స ద్వారా అందులో నిలిచిపోయిన రాడ్డు ప్రతి క్షణం నరకం చూపిస్తూన్నా, ఆ





బాధను మర్చిపోతూ నలుగురితో నిత్యం నవ్వుతూనే కనిపిస్తుంది.సాయం చెయ్యాలనె తన సంకల్పం ఎందరికో మార్గదర్శకం గా నిలిచింది. చదువుల తల్లి మంగమ్మ మొదట ఉపాధ్యా యురాలుగా,తర్వాత హెల్త్ సెంటర్లో ఆశ వర్కర్ గా సేవలు అందిస్తూ ప్రతి ఒక్కరి అభిమానాన్ని పొందుతోంది మంగమ్మ.ఆశ సంస్థ ద్వారా ప్రజా చైతన్యంలో ఆమె ఓ ఆరోగ్య శ్వాసలా ముందుండి నడిపి స్తున్న ఓ మాథర్ థెరిస్సా,గర్భిణీ స్త్రీలకు మాతృమూర్తిల చేసే సేవ దృక్పథం ఆమెలో ఉంది. మంగమ్మ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, మద్యపాన నిషేదం, వికలాంగుల అభివృద్ధి అదేవిధంగా స్థానిక మొల్ల స్వచ్ఛంద సంస్థ ద్వారా పలు అభివృద్ధి, పర్యావరణ,చెట్లు నాటడం,ప్లాస్టిక్ వంటి వినియోగం నిర్మూ లన, ఉన్నత విద్యా అవగాహన కార్యక్రమాలశ్రీశీ చురుగ్గా పాల్గొనేవారు.అంతేకాదు రాజకీయ ప్రాధాన్యత ఓటు పాత్ర, పరిసరాల పరిశుభ్రతపై అవగా హన,వర్షాకాలంలో అంటువ్యాధుల నిర్మూలనకు చేయూత గా నిలబడి డెంగ్యూ, మలేరియా,కలరా,వంటి వ్యాధులను అరికట్టడం కోసం అహర్నిశలు కృషి చేసింది.ఈ నేప థ్యంలో దోమల నివారణకు చెయ్యవలసిన జాగ్రత్త లు,యుక్త వయసులో దారులు మల్లుతున్న యువత పై బాధ్యత యుత మార్పు కోసం చేసే రేపటి యువత అనే అభ్యుదయ కార్యక్ర మాలలో పాల్గొన్నారు.ప్రతినిత్యం ప్రజారోగ్య సమస్య పట్ల అందు బాటులో ఉంటూ రోగులకు చూపుగా అసమర్థులకు చూపుడు వేలులా తన జీవితం పుస్తకం లా కాకుండా గ్రంథాలయం లా మార్చిన కల్మషం లేని మంగమ్మకు అభినందనలు.వేసవి కాలంలో మూగజీవులు, పక్షలకోసం నీటి తొట్టెలు,వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు,అదేవిధంగా మహిళల విషయానికొస్తే మహిళా దినోత్సవ వేడుకలు,మహిళలు ఉనికి కోసం మేల్కొలుపులు,ప్రభుత్వ పాఠశాలలో విద్య నాణ్యత తో ప్రభుత్వ పాఠశాలలో వైపు ప్రయ నింపచెయ్యడం ,భవిష్య ఉపాధి కల్పనలో నిరుద్యోగ యువతకు జీవితా లక్ష్య ప్రణాళిక సూచన పలు విషయాల మీద చర్చలు చేస్తూ పలు సన్మానాలు,ప్రోత్సాహక,బహుమానాలు, ఎన్నెన్నో పొందారు.మంగమ్మ జీవిత చరిత్ర తెలిసిన డాక్టర్ సాంబశివరావు ,చిన్న కవితను అందించారు.అదిమవాసి అభ్యుదయవాసి.. అజ్ఞాన లోకానికి జ్ఞాన సూత్ర దారీ. ఉజ్వల యువ మస్కిస్కముకు మేధో ప్రాప్తి ..జన వన జాతరకు జల సరస్సు..అమాయకుల అధైర్యములో ఆమె ఆంతర్ జ్వాలా.. ధైర్యం ఆమె - కోరం మంగమ్మ కోరదు ఆమంగళం...మనసున్న మారాజు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దివ్యాంగురాలు, ఉన్నత విద్యావంతురాలు కోరం మంగమ్మకు జీవిత ఆశయం,తన చదువుకు తగ్గ ఉద్యోగం (ఉపాధ్యాయురాలు)గా ప్రభుత్వం అవకాశం కల్పించి తన కుటుంబానికి పెద్ద దిక్కుగా చేయూతనిందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆల్ ది బెస్ట్.

## పీకే ఓ సీటు డిప్ సైడ్ బొగ్గు బ్లాక్ ను దక్కించుకున్న సింగరేణి..

**హర్షం వ్యక్తం చేసిన కార్మిక సంఘాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు.**

**అక్షర కలం/పినపాక.**

మణుగూరు పీకే ఓ సీటు బొగ్గు బ్లాక్ ను టెండర్లు జెన్కో సింగరేణి పోటి పడగా,సింగరేణి బొగ్గు బ్లాక్ ను దక్కించుకోవడం తో కార్మిక సంఘాలు ఐఎన్టియుసి,ఏఐటీయూసీ, టీబీజీకేఎస్ నాయకులు, హెచ్ఎంఎస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండలం అధ్యక్షులు పిరునాకి నవీన్ సోమవారం ఒక ప్రయోగం హర్షం వ్యక్తం చేశారు.ఈ



సందర్భంగా నాయకులు రాంగోపాల్, కృష్ణంరాజు పిరునాకి నవీన్ మాట్లాడుతూ.. సింగరేణికి ఓ సీటు డిప్ సైడ్ బొగ్గు బ్లాక్ ను సింగరేణి కైవసం చేసుకో వటం పట్ల కార్మిక సంఘాల పోరాటాల కృషి ఫలితమే అని అన్నారు. ఈ ఘన విజయానికి సహకరించిన అధికారులకు, మణుగూరు పట్టణ ప్రజలకు, వ్యాపారస్తులకు, మీడియా మిత్రులకు, కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సింగరేణి కే కేటాయించే విధంగా కృషిచేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు.





అదేవిధంగా మణుగూరు ఏరియాలో ఓసి టు డిప్ సైడ్ బొగ్గు బ్లాక్ ను సింగరేణికి కేటాయించాలనే అన్ని ఏరియాల్లో ఐఎన్టిసి పోరాటం చేసింది కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి వల్ల, బొగ్గు బ్లాకు సింగరేణి సంస్థల కు దక్కిందని అన్నారు. మరో 20 ఏళ్లు ఈ ప్రాంతం కలకలలాడుతుందని ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులుపొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, తుమ్మల నాగేశ్వ రావు, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**-జిల్లా కలెక్టర్ కి టీజేఏ ఖమ్మం జిల్లా కమిటీ వినతి**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు జి నాగ స్వామి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.కు వినతిపత్రం అంద చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి



అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.టీజేఏ జిల్లా అధ్యక్షులు నాగస్వామి మాట్లాడుతూ సమాజానికి సమాచారాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు సొంత ఇంటి కల నెరవేరేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు వివక్ష లేకుండా ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.గత రెండు దశాబ్దాలుగా (20 ఏళ్లుగా) పరిష్కారానికి నోచుకోకుండా పెండింగ్‌లో ఉన్న అర్హులైన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ంజీూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు అర్హులైన ప్రతి విలేకరికీ తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. పెరుగుతున్న ధరల కాలంలో జర్నలిస్టులు ఇండ్ల అద్దెలు కట్టలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ంజీూ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు దశాబ్దాలుగా ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేస్తున్నప్పటికీ జర్నలిస్టుల నిరీక్షణ ఇంకా కొనసాగుతూనే ఉందని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ పారదర్శకంగా ఇళ్ల స్థలాలు కేటాయించి వారి కుటుంబాలకు నివాస ధీమా కల్పించాలని టిజేఏ ప్రతినిధులు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని జిల్లా యంత్రాంగాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా గౌరవ అధ్యక్షులు కొమ్మమూరు మణికుమార్ జిల్లా అధ్యక్షుడు జి. నాగస్వామి జిల్లా కార్యదర్శి మత్తి రామకృష్ణ జిల్లా నాయకులు సయ్యద్ ఖాసీం వాసం రాజేంద్ర ప్రసాద్ రాము రమేష్ సతీష్ సిహెచ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రామయ్యకు కలర్ ప్రింటర్లు విరాళం.

**అక్షర కలం / భద్రాచలం**

భద్రాచల శ్రీసీతారామచంద్రస్వావి ంవారిపైభక్తి,కృతజ్ఞతాభావంతో రాజమండ్రికిచెందినవీరబ్రహ్మానందస్వామి,సోమవారందేవస్థానానికిరెండుకలర్ ప్రింటర్లనువిరాళంగాఅందజేశా రు.దేవస్థానంఈవో.దామోదరరా వు,కిఈప్రింటర్లనుఅప్పగించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సాయిబాబాఆలయ కోశాధికారిగొర్ల.వెంకటేశ్వరరావు,ప్రముఖసమాజసేవకుడుకడాలి.నాగరాజు,పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయనస్నేహితులువెంకటేశ్వర,కడాలి.నాగరాజు,మాట్లాడుతూ గత మే 9 నశ్రీసీతారామచంద్రస్వామివారి దర్శనానికి వచ్చిన సమయంలో వీర బ్రహ్మానంద స్వామి రూ.3.5 లక్షల విలువైన బంగారు బ్రాస్లెట్‌ను రామాలయంలో పోగొట్టుకున్నారని తెలిపారు. ఆ బ్రాస్లెట్ కొత్తగూడెంకు చెందినవెంకటేశ్వర్లు,కుదొరకగా,భద్రాచలానిక చెందినగొర్ల.వెంకటేశ్వరరావు,సహకారంతోదేవస్థానంఅధికారులకుఅప్పగించారనిచెప్పారు.అనం తరం దేవస్థానం అధికారులు బ్రాస్లెట్ యజమానిని గుర్తించి భద్రంగా తిరిగి అందజేశారని వివరించారు.తనకు ఎంతో విలువైన బంగారు బ్రాస్లెట్ తిరిగిదొరకడంస్వామివారిఅనుగ్రహంగాభావించినవీరబ్రహ్మానందస్వామి,ఆకృతజ్ఞతకుగుర్తుగాదేవ స్థానానికిరెండుకలర్.ప్రింటర్లనువిరాళంగా అందజేశారని వారు తెలిపారు.




## వైభవంగా గ్రామాలలో కొనసాగుతున్న ఆషాడమాస బోనాల సంబురాలు

**అక్షర కలం, అందోలు:**


ఆషాడ మాస బోనాల పండుగను పురస్కరించుకుని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా బోనాల మహోత్సవాలను భక్తి శ్రద్దలతో మహిళలు అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారు. అందోలు నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణంలోని 9వ వార్డు, 13వ వార్డు, 15వ వార్డు కౌన్సిలర్లు హెచ్. శోభానారాయణ గౌడ్, పట్లూరి శివశేఖర్,15వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు )ల ఆధ్వర్యాలలో బోనాల సంబరాలు వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన రజక సంఘం మహిళలు, 13వ వార్డు సభ్యులు పట్లూరి శివశేఖర్ ఆధ్వర్యంలో గడి మైసమ్మ ఆలయం వరకు బస్తీ వాసులతో కలిసి మహిళలు, 9వ వార్డు సభ్యురాలు శోభా-నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో వెలసిన శ్రీ మహాకాలమ్మ ఆలయం వరకు ఆ కాలనీ మహిళలంతా బోనాలను ఎత్తుకొని శివశక్తుల ఆటలు, పోతురాజుల విన్యాసాల మధ్య భక్తిశ్రద్ధలతో ఆయా



ఆలయాలలో వెలిసిన అమ్మవార్లకు మహిళలు బోనాలను సమర్పిచారు. ముక్కులను తీర్చుకున్న మహిళలు అందర్నీ చల్లంగా చూడాలని ఆయా అమ్మవారులను వేడుకున్నారు. ఈ బోనాల జాతర కార్యక్రమాల్లో పాల్గొన్న అందలు-జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు డిబి. నాగభూషణం, పి.నారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆకుల శంకర్, ఉస నాగరాజు, బీర్ల శంకర్, డాకూరి అశోక్, అయ్యప్ప నర్సింలు, గాజుల అనిల్ తోపాటు తదితరులు పాల్గొని ఆయా అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో ఈ కార్యక్రమాలను జరుపుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. మీ అందరిపై అలాగే రాష్ట్ర ప్రజలందరిపై ఈ రామదేవతల చల్లని కరుణ కటక్షాలు ఉండాలని వేడుకున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక


ఆట




# ప్రపంచకప్‌కు భువనేశ్వర్ ను తీసుకోవాలి

## టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్

2027 వన్డే ప్రపంచకప్ కోసం టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన ప్రతిపాదిత భారత జట్టును ప్రకటించాడు. ఆశ్చర్యకరంగా ఈ టోర్నీకి రిషభ్ పంత్, మహమ్మద్ షమీ వంటి సీనియర్ ఆటగాళ్లు అవసరం లేదని చెప్పిన అశ్విన్.. 36 ఏళ్ల భువనేశ్వర్ కుమార్‌ను కచ్చితంగా తీసుకోవాలని పేర్కొన్నాడు. అయితే 2022 జనవరిలో భువనేశ్వర్ కుమార్ భారత్ తరఫున చివరి వన్డే మ్యాచ్ ఆడాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో ఆర్‌సీబీ విజేతగా నిలవడంలో భువనేశ్వర్ కుమార్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. 28 వికెట్లతో సత్తా చాటి అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ మెరుగైన ప్రదర్శన చేశాడు. తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా వన్డే ప్రపంచకప్ 2027 జట్టు గురించి మాట్లాడిన అశ్విన్.. సౌతాఫ్రికా కండిషన్స్‌కు భువనేశ్వర్ కుమార్ బౌలింగ్ సరిగ్గా సరిపోతుందని అభిప్రాయపడ్డాడు.వెంటనే భువనేశ్వర్ కుమార్‌ను జట్టులోకి తీసుకొని మెగా టోర్నీకి సిద్ధం చేయాలని టీమిండియా మేనేజ్‌మెంట్‌ను అశ్విన్ కోరాడు. దేశవాళీ క్రికెట్ టోర్నీలు ఆడి భువనేశ్వర్ కుమార్ కూడా ఫిట్‌నెస్ నిరూపించుకోవాలని అతనికి సలహా ఇచ్చాడు. 'సౌతాఫ్రికా కండిషన్స్‌లో భువనేశ్వర్ కుమార్ వంటి బౌలర్ టీమిండియాకు అవసరం. అతని అనుభవం జట్టుకు కలిసొస్తుంది. అతను వెంటనే ఫస్ట్ క్లాస్ క్రికెట్, విజయ్ హజారే ట్రోఫీ వంటి టోర్నీలు ఆడి ఫిట్‌నెస్ నిరూపించుకోవాలి. సౌతాఫ్రికాలో వన్డే ప్రపంచకప్ ఆడేందుకు సిద్ధం కావాలి.'అని అశ్విన్ పేర్కొన్నాడు. అశ్విన్ ఎంపిక చేసిన జట్టులో రిషభ్ పంత్, సంజూ శాంసన్, మహమ్మద్ షమీతో పాటు వాషింగ్టన్ సుందర్‌లకు అవకాశం కల్పించలేదు. అదే విధంగా కుర్రాళ్లైన వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, శివమ్ దూబే, రవిబిష్ణోయ్‌లను తీసుకోలేదు. యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, రవీంద్ర జడేజా, అర్ష్‌దీప్ సింగ్‌లకు మాత్రం అవకాశం దక్కవచ్చని పేర్కొన్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, మహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, హార్దిక్ పాండ్యాలను తప్పకుండా వన్డే ప్రపంచకప్ ఆడాల్సిందేనని అశ్విన్ తెలిపాడు. ఫస్ట్ ఛాయిస్ వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్‌ను ఎంపిక చేసిన అశ్విన్.. రెండో కీపర్‌గా ఇషాన్ కిషన్‌ను ఎంచుకున్నాడు.






# శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు జస్ప్రీత్ బుమ్రా

### ఫిట్‌నెస్ పరీక్షలో నెగ్గిన బుమ్రా

### ఆగస్టు 15న టెస్టు సిరీస్ ప్రారంభం

భారత క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తన ఫిట్‌నెస్ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసుకున్నాడు. దీంతో జస్ప్రీత్ బుమ్రా శ్రీలంకతో జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు పూర్తిగా అందుబాటులో ఉంటాడు. భారత్, శ్రీలంకల మధ్య రెండు టెస్టుల సిరీస్ ఆగస్టు 15న ప్రారంభం కానుంది. రెండో టెస్టు ఆగస్టు 23న జరగనుంది. అంతకుముందు జస్ప్రీత్ బుమ్రా లభ్యతపై సందేహాలు వ్యక్తమయ్యాయి.శ్రీలంక పర్యటనకు భారత టెస్ట్ జట్టులో ఫిట్‌నెస్ క్లియరెన్స్‌కు లోబడి జస్ప్రీత్ బుమ్రాను ఎంపిక చేశారు. కానీ ఇప్పుడు వైద్య బృందం అతనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)లో జరిగిన తప్పనిసరి ఫిట్‌నెస్ పరీక్షలో జస్ప్రీత్ బుమ్రా విజయవంతంగా ఉత్తీర్ణుడయ్యాడు. ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో తగిలిన గాయం నుంచి జస్ప్రీత్ బుమ్రా పూర్తిగా కోలుకున్నాడు. అందువల్ల జస్ప్రీత్ బుమ్రా శ్రీలంకతో జరిగే రెండు టెస్టుల్లోనూ భారత పేస్ బౌలింగ్ విభాగానికి నాయకత్వం వహించనున్నాడు. ఈ గాయం కారణంగా లార్డ్స్‌లో జరిగిన మూడో వన్డేకు బుమ్రా దూరమయ్యాడు.భారత జట్టు ఇప్పటికే గాయాల సమస్యలతో సతమతమవుతున్న తరుణంలో బుమ్రా రీ-ఎంట్రీ ఇచ్చాడు. బుమ్రా రాక బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసి, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ప్రచారంలో భారత్ అవకాశాలను పటిష్టం చేస్తుంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



సినిమా
CINEMA



## తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే నటనలో అడుగుపెట్టా

తాను నటనని కెరీర్‌గా ఎంచుకోవడానికి తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణమని అందాల తార ప్రీతి ముకుందన్ అభిప్రాయపడింది. ఇటీవల 'బ్లాస్ట్', 'హృదయం మురళీ'లాంటి చిత్రాలలో వైవిధ్యమైన పాత్రల్లో కనిపించి ఆకట్టుకుంది ప్రీతి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన మొదటి ఆడిషన్‌కు సంబంధించిన ఓ ఆసక్తికర సంగతిని పంచుకుంది. మా ఫ్యామిలీలో అందరం చదువుపైనే ఎక్కువ దృష్టి పెట్టే వాళ్లం. మా వాళ్లు చదువులో నన్ను ఎంతగా ప్రోత్సహించేవారో.. నేను నా మనసుకు నచ్చినట్టు కూడా నడుచుకోవాలని అంతే పట్టుదలతో ఉండేవారు. అందుకే కెరీర్ ప్రారంభంలో కొంత కాలం మోడలింగ్ చేశాను. 18 ఏళ్ల వయసులోనే నాకు ఓ చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. అప్పుడు నటనపై నాకంత నమ్మకం లేక ఆడిషన్ ఇవ్వలేనని చెప్పేశా.

### 3న అగాధ ట్రైలర్

# విడుదలకు సన్నాహాలు

సీనియర్ దర్శకుడు, నిర్మాత ఎంఎస్ రాజు మరోసారి దర్శకుడిగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'అగాధ'. మిస్టికల్ డివైన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలో నటిస్తుండగా, ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. తాజాగా ఈ సినిమా ట్రైలర్ విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఆగస్టు 3 మధ్యాహ్నం 12 గంటలకు 'అగాధ' ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. ఈ ట్రైలర్ ద్వారా సినిమా కథ, ఆధ్యాత్మిక నేపథ్యం, మిస్టరీ ఎలిమెంట్స్‌పై మరింత స్పష్టత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విడుదలకు ముందే ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచేలా ట్రైలర్ ఉండబోతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, అజయ్ కెఆర్ సమర్పిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను ఎంఎస్ రాజు స్వయంగా నిర్వహించడం విశేషం. తన కెరీర్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలు అందించిన ఆయన, ఈసారి విభిన్నమైన ఆధ్యాత్మిక థ్రిల్లర్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్లతో పాటు శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్ కుమార్, సిజ్జు, రోషన్, శ్రేయా రాణి రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రతి పాత్రకూ కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని చిత్రబృందం చెబుతోంది. భారీ స్థాయిలో రూపొందిన 'అగాధ' చిత్రం ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.



## రామాయణ మూవీలో డ్రెస్సింగ్‌పై సోషల్ మీడియాలో రచ్చ

బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం' ట్రైలర్ విడుదలైనప్పటి నుంచీ పలు అంశాలపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. తాజాగా ఈ చిత్రంలో రాణి కైకేయి పాత్రలో నటిస్తున్న ప్రముఖ నటి లారా దత్తా తొలి లుక్‌పై నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. త్రేతాయుగంలో సాగిన పురాణ గాథ ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాలో, లారా దత్తా ధరించిన మోడ్రన్ డిజైనర్ బ్లౌజ్, స్టైలిష్ హెయిర్‌స్టైల్ పట్ల పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. త్రేతాయుగ కాలానికి తగినట్లుగా కాకుండా, ప్రస్తుత కాలానికి తగ్గట్టుగా నీట్‌గా కుట్టిన డిజైనర్ బ్లౌజ్, హెయిర్, సెలూన్ స్టైల్ హెయిర్‌స్టైల్‌తో లారా కనిపించడంపై విమర్శలు వస్తున్నాయి. త్రేతా యుగంలో ప్లెయిన్ రా సిల్క్ చీరలు, హెవీ స్టోన్ ఎంబ్రాయిడరీ, కాంట్రాస్ట్ బ్లౌజ్‌లు ఎవరూ డిజైన్ చేసేవారు? అంటూ కొందరూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక లారా దత్తా లుక్ చూస్తుంటే రామాయణంలా కాకుండా, ఏవో ఏక్తా కపూర్ టీవీ సీరియల్ షూటింగ్‌లో పాల్గొన్నట్లుగా ఉందని మరికొందరు కామెంట్ చేశారు.




Image posted on X by filmyexplorer

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# చేనేత భవన స్థల పరిశీలన



అక్షర కలం : చిట్యాల

నల్గొండ జిల్లా చిట్యాల చేనేత సహకార పరపతి సంఘం భవన నిర్మాణానికి సంబంధించి సోమవారం సంఘ పాలకవర్గం, పట్టణ కుల పెద్దలు స్థలాన్ని పరిశీలించారు. చిట్యాల పాల కేంద్రం ఎదురుగా ఉన్న చేనేత సహకార సంఘం స్థలం వద్దకు చేరుకున్న నాయకులు, గతంలో నాటిన కడీలను, అప్పటి కలెక్టర్ దయాచారి వేసిన శంకుస్థాపన రాయి ను పరిశీలించారు. ?ఈ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే వేముల వీరేశం రూ. 10 లక్షల నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని, నిర్మాణ అంచనాల తయారీకి స్థానిక ఏఈని కూడా ఆదేశించారని ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు గుర్తుచేశారు.

**?ప్రభుత్వ నిధులు, దాతల సహకారంతో భవన నిర్మాణం**

?ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో పాటు, దాతల ఉదార సహకారంతో భవన నిర్మాణాన్ని త్వరలోనే చేపట్టి పూర్తి చేసేందుకు కృషి చేస్తామని చేనేత సహకార సంఘం చైర్మన్ గంజి సుధాకర్, ప్రధాన కార్యదర్శి చెరుపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షులు మిర్యాల వెంకటేశం, కోశాధికారి కోట రాంబాబు, డైరెక్టర్లు మిర్యాల ప్రకాశ్, వడ్డేపల్లి రాములు మరియు పట్టణ కుల పెద్దలు జెల్లా మనోహర్, గంజి వెంకటేశం, జెల్లా సత్తయ్య, గంజి కనకయ్య, సంగిశెట్టి మనోహర్, గంజి గోవర్ధన్, తడక మురళి, గుజ్జరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నివేదికలు తప్పనిసరి

## ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు

## కలెక్టర్ చంద్రశేఖర్

## పత్రికల్లో వచ్చే వ్యతిరేక కథనాలపై తక్షణమే వివరణ ఇవ్వాలి

## రేపటి నుంచే విద్యార్థుల బ్లూ యూనిఫాం స్టిచ్చింగ్ షురూ

## హాస్టళ్ల తనిఖీ నివేదికలు అందజేయాలని స్పష్టం

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి ప్రజలవద్ద నుండి పిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ తర్వాత ఎప్పటిలాగే జిల్లా అధికారులతో వివిధ అంశాల పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వీటి పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు.



అంతేకాక ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు,మండల, డివిజన్ స్థాయిలలో నిర్వహించే ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులపై కూడా దృష్టి సారించి పరిష్కారం చేయాలని ఆదేశించారు. మండలాల ప్రత్యేక అధికారులు హాస్టళ్లు, ఇతర ప్రభుత్వ సంస్థలు తనిఖీ చేసిన అనంతరం నివేదికలను తప్పనిసరిగా సమర్పించాలని, కొంతమంది అధికారులు నివేదికలు సమర్పించడం లేదని, ఇకపై తప్పనిసరిగా ప్రతి ఒక్కరు నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సంవత్సరం నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్య అతిథి సందేశానికి ఇప్పటినుండే ఆయా శాఖల అధికారులు నోట్స్ ను తయారుచేసి ఈ నెల 7 లోగా సిపిఓ కు అందజేయాలన్నారు. రేపటినుండి పాఠశాల విద్యార్థులకు బ్లూ యూనిఫామ్ స్టిచ్చింగ్ మొదలు పెట్టాలని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చిన యూనిఫాంను మండలాలలో వెంటనే హ్యాండ్ఓవర్ చేసుకోవాలని ఆదేశించారు. దిన పత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలకు జిల్లా అధికారులందరు స్పందించి వివరణలు ఇవ్వాలని,నివేదికలు తనకు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. కాగా ఈ సోమవారం



రెవెన్యూ శాఖకు 81, ఇతర అధికారులకు 57 ఫిర్యాదులు, మొత్తం 138 వచ్చాయి. రెవెన్యూ ఆధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

# దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో 'తల్లిపాల వారోత్సవాల' పోస్టర్ ఆవిష్కరణ

## బిడ్డ పుట్టిన గంటలోనే ముర్రుపాలు పట్టించాలి: అధికారులు

## పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ పవన్ కుమార్, ఆర్డీఓ పద్మప్రియా



అక్షరకలం దేవరకొండ

దేవరకొండ ఆర్డీవో (ఆర్డీఓ) కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం 'తల్లిపాల వారోత్సవాల' పోస్టర్‌ను అడిషనల్ కలెక్టర్ ఎన్. పవన్ కుమార్, ఆర్డీవో పద్మప్రియలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో పద్మప్రియ మాట్లాడుతూ... ప్రసవానికి దగ్గరగా ఉన్న ప్రతి గర్భిణీ కుటుంబాన్ని అంగన్‌వాడీ సిబ్బంది సందర్శించి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. బిడ్డ పుట్టిన గంటలోనే ముర్రుపాలు ఇప్పించాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని స్పష్టం చేశారు. తల్లిపాల ద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు ఐక్యూ లెవెల్స్ (జ్ఞాపకశక్తి) మెరుగవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ శిశు సంక్షేమాధికారిణి (ఏసీడీపీఓ) శ్రీమతి నిర్మల, టీచర్లు, ఆశా కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# దేవరకొండలో భారీగా నల్లబెల్లం, స్పటిక పట్టివేత: ఇద్దరి అరెస్ట్

అక్షరకలం దేవరకొండ

అక్రమంగా నల్లబెల్లం, స్పటిక (ఆలం) రవాణా చేస్తున్న ఇద్దరు పాత నేరస్థులను ఆబ్కారీ రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ (హైదరాబాద్) బృందం సోమవారం అదుపులోకి తీసుకుంది. అధికారుల కథనం ప్రకారం... కొండమల్లేపల్లి మండలం అంబోతు తండా సమీపంలో పక్కా సమాచారంతో అధికారులు నిఘా పెట్టి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో అక్రమంగా నల్లబెల్లం, నాటుసారా తయారీ పదార్థాలను రవాణా చేస్తున్న కొండమల్లేపల్లి మండలం మేగ్యా తండాకు చెందిన ఆంగోతు తరుణ్ (ఏ1), దేవరకొండ మండలం పడమటి తండాకు చెందిన పాత్లావత్ లాలూ (ఏ2)లను అరెస్టు చేశారు. వార వద్ద నుంచి రూ.లక్షల విలువైన 2,250 కిలోల నల్లబెల్లం, 250 కిలోల ఆలం (స్పటిక), 5 లీటర్ల నాటుసారా, 3 మొబైల్ ఫోన్లు మరియు ఒక అశోక్ లైలాండ్ వాహనం (టీ ఎస్ 04 యుడి 2914) స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై గతంలోనూ ఆబ్కారీ కేసులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు క్రైమ్ నంబర్ 289/2026 కింద కేసు నమోదు చేసి, నిందితులను దేవరకొండ కోర్టులో హాజరుపరిచినట్లు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్ తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ అక్రమ సారా వ్యాపారానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ ఆబ్కారీ కార్యకలాపాలపై సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని ప్రజలను కోరారు.



# అవయవదానం మహాదానం

## దాతల త్యాగం అమరమైనది

## నల్గొండ కలెక్టరేట్‌లో అవయవదాతల కుటుంబాలకు ఘన సన్మానం

## ముందుగా అవయవదాన ప్రతిజ్ఞ పత్రంపై సంతకం చేసిన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

జాతీయ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని, అవయవదానం పట్ల సమాజంలో మరింత అవగాహన కల్పించి, మరణానంతరం కూడా అనేక మంది జీవితాలకు వెలుగునిచ్చిన అవయవదాతల కుటుంబాలను గౌరవించాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్, లయన్స్ క్లబ్ నల్గొండ ఆధ్వర్యంలో, నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హృద్యమైన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నల్గొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ముందుగా అవయవదాన ప్రతిజ్ఞ పత్రంపై సంతకం చేసి, అవయవదానం పట్ల తన సంపూర్ణ మద్దతును తెలియజేశారు. అనంతరం అవయవదానం ద్వారా పలువురికి పునర్జన్మ ప్రసాదించిన తొమ్మిది మంది అవయవదాతల కుటుంబాలను శాలువాలతో ఘనంగా సత్కరించి, ప్రత్యేకంగా రూపొందించిన "కృతజ్ఞతా పూర్వక" ప్రశంసా పత్రాలతో కూడిన ప్రత్యేకమైన ఫోటో ఫ్రేమ్ లను అందజేసి వారి సేవా త్యాగానికి గౌరవ వందనం అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అత్యంత విషాద సమయంలో కూడా తమ ప్రియమైన కుటుంబ



సభ్యుల అవయవాలను దానం చేయడానికి అంగీకరించిన ఈ కుటుంబాలు నిజమైన మానవతా మూర్తులని కొనియాడారు. తమ వ్యక్తిగత దుఃఖాన్ని అధిగమించి, తెలియని వ్యక్తుల జీవితాలను కాపాడేందుకు తీసుకున్న ఈ మహోన్నత నిర్ణయం సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అవయవదానం అనేది మరణానంతరం కూడా జీవితాలను నిలబెట్టే మహాదానం. ఒక అవయవదాత అనేక మంది జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతారు. అలాంటి దాత కుటుంబాలను గౌరవించడం సమాజం యొక్క నైతిక బాధ్యత. వారి త్యాగం మరెందరికో అవయవదానానికి స్ఫూర్తిగా నిలుస్తుంది" అని కలెక్టర్ అన్నారు. అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా వెంటనే సంబంధిత శాఖల అధికారులకు తెలియచేశారు. కుటుంబాలకు ధైర్యం చెబుతూ "ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. మీ కుటుంబ సభ్యులు చేసిన ఈ మహోన్నత సేవను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది" అని భరోసా కల్పించారు. అలాగే భవిష్యత్తులో లయన్స్ క్లబ్ చేపట్టనున్న నేత్రదానం, అవయవదాన అవగాహన కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320ఈ జిల్లా గవర్నర్ కే.వి ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు అశోక్ ఎర్రమాద, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ వి కుమార్, ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డా. హరనాథ్ కడిమి గారు, కో-ఆర్డినేటర్ లు చిరునోముల చంద్రశేఖర్, కో-ఆర్డినేటర్ కోట సరిత, లయన్స్ సభ్యులు, అవయవదాతల కుటుంబ సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ అరుదైన గౌరవం తమ జీవితంలో మరపురాని అనుభూతిగా నిలిచిపోతుందని అవయవదాతల కుటుంబ సభ్యులు భావోద్వేగంతో తెలిపారు. తమ కుటుంబ సభ్యుల త్యాగానికి ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ గారు మరియు లయన్స్ క్లబ్ వారు ఇచ్చిన గౌరవం తమకు గొప్ప ఆత్మస్థైర్యాన్ని కలిగించిందని పేర్కొంటూ, జిల్లా కలెక్టర్ కు, లయన్స్ సంస్థకు కార్యక్రమ నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ పి ఆర్ ' పాఠశాల అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

## అనుమతులు లేని హాస్టల్‌ను సీల్ చేయాలని

## ప్రజా, విద్యార్థి సంఘాల డిమాండ్

అక్షరకలం దేవరకొండ

కొండమల్లేపల్లిలోని ఎస్ పి ఆర్ (సర్వేపల్లి రాధాకృష్ణ) హైస్కూల్ సాగిస్తున్న చట్టపరమైన ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్టీఐఎస్ఎస్, టిఎన్ఎస్ఎఫ్, వైఎస్ఆర్ఎస్ యు , ఎస్హెచ్ పిఎస్ ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డీఈఓలకు ఉమ్మడిగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీఐఎస్ఎస్ వ్యవస్థాపకుడు కేతావత్ బాబురామ్ నాయక్, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఆర్‌జేడీఎస్‌ఈ ఆదేశాల ప్రకారం 'ఎస్ పి ఆర్ ' పేరును వాడటానికి వీల్లేదని స్పష్టమైన ఉత్తర్వులు ఉన్నప్పటికీ యాజమాన్యం కోర్టు, విద్యాశాఖ నిబంధనలను ధిక్కరిస్తోందన్నారు. అధికారికంగా పేరు మార్పు అనుమతి వచ్చే వరకు పాఠశాలలో అడ్మిషన్లు, తరగతుల నిర్వహణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ఫైర్ సేఫ్టీ, విద్యాశాఖ అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ హాస్టల్‌ను వెంటనే సీల్ చేయాలన్నారు. పాఠశాల భవనం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉండటం వాల్టా చట్టానికి విరుద్ధమని, నిబంధనలకు విరుద్ధంగా అనుమతులిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనుమతి లేని 'ఎస్ పి ఆర్ ' బోర్డులను తొలగించాలని, దేవరకొండ రోడ్డు బ్రాంచ్‌పై కూడా విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన అధికారులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జార్పుల జగన్ నాయక్, ఎండి. సిరాజ్, కే. రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్‌తో దీర్ఘకాలిక లాభాలు..ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

## గడియ గౌరారం వద్ద మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ప్రారంభం

అక్షరకలం దేవరకొండ

రైతులకు దీర్ఘకాలికంగా అధిక ఆదాయాన్ని అందించే ఆయిల్ పామ్ లాభదాయకమైన పంట అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్'లో భాగంగా సోమవారం చింతపల్లి మండలం గడియ గౌరారం ఀ రోడ్డు వద్ద రైతు అల్వాల యాదయ్య పొలంలో అధికారులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో వంటనూనెల దిగుమతులను తగ్గించడంతో పాటు రైతుల రాబడిని పెంచేందుకు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును విస్తృతంగా ప్రోత్సహిస్తోందన్నారు. నీటి వనరులు ఉన్న రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్‌వైపు మొగ్గు చూపితే ఆర్థికంగా బలోపేతమవుతారని సూచించారు. ఉద్యానవన శాఖ ద్వారా నాణ్యమైన మొక్కలు, సబ్సిడీలు, సాంకేతిక సలహాలు అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. సమయానికి విత్తనాలు, ఎరువులు అందించడంతో పాటు గిట్టుబాటు ధర, సాగునీటి సౌకర్యాల కల్పనకు కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నాయిని జమున మాధవరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల గిరి, మండల అధ్యక్షుడు జటావత్ హరినాయక్, నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, అంగిరేకుల నాగభూషణం, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# 649 సర్వే నెంబర్ భూమిపై పూర్తి స్థాయిలో రీ-సర్వే

అక్షర కలం : చిట్యాల

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 649 లో వివాదాస్పదంగా మారిన 1 ఎకరం 1 గుంట భూమిపై పూర్తి సర్వే చేయించి అట్టి భూమిని పరిరక్షిస్తామని తాసిల్దార్ ఎం. విజయకుమార్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని 649 సర్వేనెంబర్ లో ఉన్న 1ఎకరం 1 గుంట భూమిని ఆయన సందర్శించారు. అనంతరం ఆయన అట్టి భూమికి సంబంధించిన యజమానులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002లో టిటిడి కి విక్రయిస్తున్నట్లు భూ యజమానులు చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం ఇప్పటికి కట్టుబడి ఉన్నామని దానిప్రకారమే మేము మునిసిప్పాలిటికి ఎప్పుడంటే అప్పుడే రిజిస్ట్రేషన్ చేయాడానికి సిద్దంగా ఉన్నామని వారు తెలిపారన్నారు. మీడియాలో వచ్చిన వార్త కథనాలను పరిశీలనలోకి తీసుకొని తాము ఇట్టి భూమిని రీ సర్వే చేయించి 1 ఎకరం 1 గుంట భూమి రిజిస్ట్రేషన్ జరిగేలా చూస్తామని ఆయన



తెలిపారు.. ఆయనతోపాటు ఎస్సై ఎం.రవికుమార్, ఆర్ఐ జానీ షరీఫ్, జిపిఓ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు..

# సమయస్ఫూర్తితో ప్రాణం కాపాడిన చండూరు హెడ్ కానిస్టేబుల్

### డయల్-100 కాల్‌కు 5 నిమిషాల్లో స్పందించి, ఉరివేసుకున్న వ్యక్తికి సీపీఆర్ చేసి పునర్జన్మనిచ్చిన పోలీసు అధికారి శ్రీనివాస్

అక్షరకలం,?చండూరు



అత్యవసర సమయంలో విధి నిర్వహణలో అప్రమత్తత, సమయస్ఫూర్తిని ప్రదర్శించి ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడిన చండూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఆదిమూలం శ్రీనివాస్‌పై ప్రశంసల జల్లు కురుస్తోంది. వివరాల్లోకి వెళ్తే... ఉడతలపల్లి గ్రామంలో భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతోందని రాత్రి వేళ 'డయల్-100' ద్వారా సమాచారం అందడంతో, వెంటనే స్పందించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కేవలం 5 నిమిషాల్లోనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ ఒక వ్యక్తి ఇంట్లో ఉరివేసుకుని ప్రాణాపాయ స్థితిలో ఉండడాన్ని గమనించి, ఆలస్యం చేయకుండా ఇంటి ప్రధాన ద్వారాన్ని పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. వెంటనే ఉరిని తొలగించి, తక్షణ ప్రాథమిక చికిత్సగా సీపీఆర్ అందించి శ్వాస పునరుద్ధరించారు. అనంతరం బాధితుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి ప్రాణాపాయం నుండి కాపాడారు. సమయానుకూల స్పందనతో ప్రాణాలు నిలిపిన హెడ్ కానిస్టేబుల్ ధైర్యసాహసాలను స్థానిక ప్రజలతో పాటు పోలీస్ ఉన్నతాధికారులు విశేషంగా అభినందించారు.

# మాలల మోసం చేసిన రేవంత్ రెడ్డి

### దేశంలో దళితుల ఐక్యతపై రాజకీయ కుట్ర.!




అక్షర కలం నాగర్ కర్నూల్ ప్రతినిది

:దేశంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో మొదటిసారి ఎస్సీ వర్గీకరణ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, దాన్ని దేశమంతా మోడీ అమలు చేస్తున్నారని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హిమాలయ రెస్టారెంట్ సమావేశహాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ వల్ల వందలో ఒకరు, ఇద్దరికీ మాత్రమే లబ్ధి చేకూరుతుందని, ఇది అధికారిక లెక్క కాదన్నారు. వందలో యిద్దరికిచ్చే ఈ ఫలాలను, సమన్యాయం, సామాజిక న్యాయం పేరుతో దేశవ్యాప్తంగా లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు. అదేవిధంగా తెలుగు రాష్ట్రాల్లోని 59 ఎస్సీ ఉప కులాలకు ఈ రెండు సీట్లను ఎవరికి పంచుతారో మోడీ, చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు సూచించాలన్నారు. ఇది దేశంలో దళితుల ఐక్యతపై జరుగుతున్న కుట్ర కాదా అని ప్రశ్నించారు. సామాజిక న్యాయం దళితులకు ఇచ్చే రిజర్వేషన్లలో మాత్రమేనా, ఈ దేశ సంపదలో అక్కర్లేదా చెప్పాలన్నారు. కేంద్ర, రాష్ట్రాల క్యాబినెట్లో మంత్రి పదవుల విషయంలో సామాజిక న్యాయం ఎక్కడ అమలవుతున్నాయి అన్నారు.మాల సామాజిక వర్గం ఎక్కడ అమలవుతున్నాయి అన్నారు. మాల సామాజిక వర్గం పై కుట్ర చేస్తుంటే చూస్తూ ఊరుకోమన్నారు. ప్రజల తలుచుకుంటే ప్రజాస్వామ్యంలో ఏ చట్టాలనైనా ప్రభుత్వాలు వెనక్కి తీసుకోవాల్సిందే అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తుంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం ఘోర అన్యాయమని ఆవేదన వెలుగుచ్చారు. చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప, జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఆంధ్ర, తెలంగాణలో మాల సామాజిక వర్గం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుందన్నారు. అందుకే పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ చట్టం మార్చే వరకు శాంతియుత పోరాటానికి మాల వర్గం సిద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీరం సతీష్ కుమార్, కూన సుధాకర్, నూనె క్రాంతి కుమార్, డా చెన్నయ్య,డా శంకరయ్య, కే గిరీష్, పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

### అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ

కరీంనగర్, ఆగస్టు 3 (అక్షర కలం):

ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిల, డీఆర్ఓ స్వామితో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 212 దరఖాస్తులు అందగా, అత్యధికంగా కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి 66, గృహ నిర్మాణ శాఖకు 44 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రజావాణి



దరఖాస్తులు, కోర్టు కేసులు అనవసరంగా పెండింగ్‌లో ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

# శిశువుకు తొలిపాలు అమృతం

### జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. కె. రాహుల్

### ఈ నెల 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

### పట్టణ ఆరోగ్య కేంద్రంలో పోస్టర్ విడుదల

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. కె. రాహుల్ తెలిపారు. ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశ్యం గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, పోషక విలువలు, శిశువును అనారోగ్యాల నుంచి రక్షించే తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించడమేనని పేర్కొన్నారు. సోమవారం స్థానిక పానగల్లు పట్టణ ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, తల్లి నుంచి వచ్చే తొలి చిక్కని పాలు (కొలస్ట్రం) శిశువుకు అమృతంతో సమానమని, అది శిశువు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. శిశువు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని, జననం నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఈ కాలంలో నీరు, తేనె, ఇతర ద్రావణాలు లేదా ఆహార పదార్థాలు ఇవ్వకూడదన్నారు. తల్లి స్వల్ప అనారోగ్యంతో ఉన్నప్పటికీ సాధ్యమైనంత వరకు తల్లిపాలే ఇవ్వాలని, శిశువుకు



అవసరమైన ప్రతిసారి తల్లిపాలు అందించాలని సూచించారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లుల్లో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని, ఆరు నెలల పాటు పూర్తిగా పాలిచ్చే తల్లుల్లో గర్భధారణ అవకాశాలు కూడా గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ఈ మార్గదర్శకాలను ప్రతి తల్లి తప్పనిసరిగా పాటించాలని, ఆరోగ్య సిబ్బంది విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో శిశువు జన్మించిన వెంటనే గంటలోపే తల్లిపాలు పట్టించేలా వైద్యులు, నర్సింగ్ అధికారులు, ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ప్రతి గర్భిణికి గర్భధారణ దశ నుంచే తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని తెలిపారు.

జిల్లా శిశు సంక్షేమ కార్యక్రమ అధికారి డా. అక్కెనపల్లి దీప మాట్లాడుతూ, తల్లి శిశువు కొంతకాలం వేరుగా ఉండాల్సిన పరిస్థితులు వచ్చినా తల్లిపాలను సేకరించి శిశువుకు ఎలా అందించాలో బాలింతలకు శిక్షణ ఇవ్వాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది ప్రతి గర్భిణీ, బాలింతకు తల్లిపాల ప్రయోజనాలను వివరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. కె. రాహుల్ తన కార్యక్రమ అధికారులతో కలిసి వానగల్లు పట్టణ ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. పి. శంకర్, అసంక్రమణ వ్యాధుల నివారణ కార్యక్రమ అధికారి డా. అబ్దుల్ జమీర్, మెడికల్ ఆఫీసర్ డా. నసీహ తబస్సుమ్, సూపర్వైజర్ వెంకటమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్‌తో పాటు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వరికి స్వస్తి.. ప్రత్యామ్నాయ పంటలే మేలు

### వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులకు అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ఎల్ నినో దృష్ట్యా రానున్న కాలంలో వరి పంట పండించేందుకు అవసరమైన వర్షాలు కురిసే అవకాశం లేనందున, జిల్లాలో వరి వేసేందుకు ఎదురుచూస్తున్న రైతులందరూ వరి స్థానంలో ప్రత్యామ్నాయ పంటలు వేసుకునే విధంగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో కొంతమంది రైతులు ఇంకా వర్షాలు వస్తాయన్న ఆశతో వరి వేసుకోవచ్చుని ఎదురుచూస్తున్నారని, అయితే భవిష్యత్తులో కూడా వరికి అవసరమయ్యే వర్షాలు కురిసే అవకాశం లేదని, వరినారు



వేసుకున్న రైతులుకూడా తప్పనిసరిగా ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని, ఆ విధంగా వ్యవసాయ ,ఉద్యాన శాఖ అధికారులు గ్రామ గ్రామానికి వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. వరి స్థానంలో కూరగాయలు, కంది మినుములు, జొన్న వంటి పంటలు వేసుకోవాలని రైతులకు తెలియజేయాలని చెప్పారు. ఆయా గ్రామాల వారిగా ఇప్పటివరకు పంటలు వేయని రైతులను గుర్తించి వారి వద్దకు వెళ్లి వివరాలన్నింటిని తెలియజేసి ఇతర పంటలు వేసుకునేలా చూడాలని, దానివల్ల రైతులకు లాభం కలుగుతుందన్న విషయాన్ని కూడా తెలియజేయాలని ఆదేశించారు. పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ పై ఆయన విద్యాశాఖ అధికారులు, ఏపీఎంలతో మాట్లాడుతూ 17 మండలాలలో పూర్తిస్థాయిలో విద్యార్థుల యూనిఫామ్స్ కు క్లాత్ రావడం జరిగిందని, క్లాత్ వచ్చినచోట వెంటనే స్టిచ్చింగ్ ను పూర్తి చేయాలని, ఈ నెల 10లోగా విద్యార్థులందరికీ యూనిఫాం అందేలా చూడాలని, క్లాత్ వచ్చిన చోట వచ్చినట్లుగా కుట్టించి ఇవ్వడమే కాకుండా ,పాఠశాలలో ఆల్టరేషన్ కోసం ప్రత్యేకంగా టైలర్లను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ , జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, డీఈవో సుశింద్రరావు, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి శేఖర్, అధికారులు ఉన్నారు.

# యాదాద్రి జిల్లాలో యూరియా కొరతను తీర్చాలి

### -- ఆర్డీఓకు బీఎస్పీ నేతల వినతి

అక్షరకలం చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లాలో యూరియా ఎరువుల కొరత, యాప్ ఆధారిత పంపిణీ విధానం వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి ఐతరాజు అభయేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం చౌటుప్పల్ ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. సాంకేతిక పరిజ్ఞానం లేని చిన్న, సన్నకారు రైతులకు యాప్ విధానం నష్టం కలిగిస్తోందని, వెంటనే ఆఫ్‌లైన్ పంపిణీని కూడా అందుబాటులోకి తేవాలని కోరారు. అలాగే బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలపై విజిలెన్స్ తనిఖీలు చేపట్టాలని, ప్రతి మండలానికి అదనపు నిల్వలు కేటాయించి గ్రామాల వారీగా పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఎస్పీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్ నివారణకు విస్తృత ప్రచారం - -కలెక్టర్ చంద్రశేఖర్

అక్షరకలం నల్గొండ

జిల్లాలో హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణపై ఈ నెల 12 నుండి 18 వరకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. టోల్ ప్లాజాలు, దాబాలు, ఫ్యాక్టరీలు మరియు మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్లలో ప్రత్యేక ప్రచారం నిర్వహించాలి. ప్రైవేట్ ఆస్పత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్ల నుండి కేసుల వివరాలను ఈ నెల 7 లోగా సేకరించాలి. బాధితులకు, ట్రాన్స్‌జెండర్లకు పింఛన్లు, రేషన్ కార్డులు అందేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. ?కాగా, జిల్లాలో ప్రస్తుతం 5,176 పాజిటివ్ కేసులు ఉండగా.. అందరికీ చికిత్సతో పాటు 2,540 మందికి ఆసరా పింఛన్లు అందిస్తున్నట్లు ఐవీఎూ డాక్టర్ రాహుల్ తెలిపారు.



# గాధిర్యాల్‌కు వాలీబాల్ కీర్తి

అంతర్‌జిల్లా టోర్నీలో ద్వితీయ స్థానం..

గ్రామ యువతకు ఘన సన్మానం

క్రీడల్లోనే కాదు.. విద్యలోనూ రాణించి గ్రామానికి మరింత పేరు తేవాలి: సర్పంచ్ మాణిక్యమ్మ



**మహమ్మదాబాద్, ఆగస్టు 3 (అక్షర కలం):**

క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగుతూ గాధిర్యాల్ గ్రామ యువత సత్తా చాటింది. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన 18వ ఈషా గ్రామోత్సవం అంతర్‌జిల్లా వాలీబాల్ టోర్నమెంట్‌లో ద్వితీయ స్థానం సాధించి గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన గాధిర్యాల్ వాలీబాల్ జట్టుకు సోమవారం ఘన సన్మానం లభించింది. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో క్రీడాకారులను గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, యువత ఘనంగా సత్కరించి అభినందించారు.

**క్రీడాకారులకు ఘన సత్కారం**

టోర్నమెంట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న గాధిర్యాల్ జట్టు సభ్యులను గ్రామ సర్పంచ్ టీ. మాణిక్యమ్మ, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో రాణించి గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభకు కొదవ లేదని, సరైన ప్రోత్సాహం లభిస్తే యువత రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ సత్తా చాటగలదని అన్నారు.

**విద్యతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం**

ఈ సందర్భంగా సర్పంచ్ మాణిక్యమ్మ, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి మాట్లాడుతూ.. యువత క్రీడలతో పాటు విద్యలోనూ ప్రతిభ కనబరచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే క్రీడల్లో మరిన్ని విజయాలు సాధించవచ్చని తెలిపారు. గాధిర్యాల్ గ్రామానికి మరింత గుర్తింపు తీసుకొచ్చేలా యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామస్థులు ఎల్లప్పుడూ అండగా నిలవాలని కోరారు. అనంతరం వాలీబాల్ జట్టు క్రీడాకారులతో పాటు గ్రామ పారిశుద్ధ్య కార్మికురాలిని శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. గ్రామానికి పేరు తీసుకొచ్చిన క్రీడాకారులను సన్మానించడం పట్ల గ్రామ యువత, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జి. చంద్రయ్య, మాజీ అధ్యక్షుడు జి. అనంతయ్య, తలారి రాములు, ఇరువింటి అంజలయ్య, రాములు, హర్జన్ చిన్నయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ క్రమశిక్షణ కల్గిన నేత సున్నం రాజయ్య .-అబ్దుల్ నబీ. ఆలేటి కిరణ్

**అక్షర కలం ఇల్లందు న్యూస్ :-**



ప్రజా క్షేమమే తన ధ్యేయంగాభావించి ఎల్లప్పుడూ ప్రజల్లో ఉంటూ పార్టీ క్రమశిక్షణ కలిగిన మహానేత కామ్రేడ్స్ సున్నం రాజయ్య అని సిపిఎంపార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ ఎ నబీ,మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ పేర్కొన్నారు. సున్నం రాజయ్య ఆరో వర్ధంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సభ మన్యం మోహన్ రావు అధ్యక్షతన జరగగా ముందుగా వారి ఫోటోకు దండ వేసి నివాళులర్పించి మాట్లాడినారు వారు మాట్లాడుతూ మూడు పర్యాయలు భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యేగా చేసి ఎటువంటి ప్రలోభాల గురించి కాకుండా అనేక ఉద్యమాలు భద్రాచలం నియోజకవర్గంఅభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసాడన్నారు. అటువంటి మహనీయుడిని పార్టీ కోల్పోవడం పార్టీకి తీరని లోటు అని వారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క కార్యకర్త ఉద్యమించాలని, అప్పుడే సున్నం రాజయ్య కు ఘనమైన నివాళులర్పించిన వారం అవుతామని వారు పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలోపార్టీ మండల కమిటీ సభ్యులు ఎస్కే ఖాదర్, పార్టీ సభ్యులు కోటమ్మ భవాని, వెంకటేశ్వర్లు, నయీమ్, సలీమా, ం వీరయ్య, నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు కొండంత అండగా పీఎస్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్

**- తిరుమలాయపాలెం మండలంలోని 26 గ్రామాల్లో ఆర్థిక సాయం అందజేత**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనలతో 60 కుటుంబాలకు రూ.10 వేల చొప్పున పంపిణీ**

అక్షర కలం/ ఖమ్మం రూరల్ :

తిరుమలాయపాలెం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు తిరుమలాయపాలెం మండలంలో పీఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జూలై 1 నుంచి జూలై 31 వరకు వివిధ కారణాలతో మరణించిన మొత్తం 60 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 10,000 చొప్పున.. మొత్తం రూ. 6 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మండల పరిధిలోని తిరుమలాయపాలెం, బాలాజీనగర్ తండా, పిండిప్రోలు, తెట్టెలపాడు, కేశవాపురం, తిప్పారెడ్డిగూడెం, అజ్మీరా తండా, జల్లెపల్లి, హైదర్‌సాయిపేట, పాతర్లపాడు, గోల్‌తండా, చంద్రుతండా,



మేకలతండా, మేడిదపల్లి, మహ్మదాపురం, ఇస్లావత్‌తండా, రఘునాథపాలెం, కాకరవాయి, జూపెడ, రాజారం, బచ్చోడుతండా, బచ్చోడు, బీరోలు, ఏలువారిగూడెం, దమ్మాయిగూడెం, ఎర్రగడ్డ తండా మొత్తం 26 గ్రామాల్లో బాధితుల ఇళ్లకు వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ సహాయాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... ప్రతి నెల క్రమం తప్పకుండా పీఎస్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాధితులకు ఆర్థిక సాయం అందిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొండంత అండగా నిలుస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

# డీసీసీబీ పగ్గాలు.. షఫీ ఉల్లా ఖాన్ చేతుల్లోకి!

## నూతన సీఈవోగా బాధ్యతల స్వీకరణ

## కలెక్టర్ కుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసిన షఫీ ఉల్లా ఖాన్

**మహబూబ్‌నగర్, ఆగస్టు 3.(అక్షర కలం):**

మహబూబ్‌నగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) నూతన ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో)గా మహమ్మద్ షఫీ ఉల్లా ఖాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



**సహకార బ్యాంకింగ్ సేవలపై దృష్టి**

జిల్లాలో సహకార రంగం ద్వారా రైతులు, ఖాతాదారులకు అందుతున్న బ్యాంకింగ్ సేవలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులకు రుణ సదుపాయాలు, సహకార సంఘాల బలోపేతం, ఖాతాదారులకు సత్వర సేవలు అందించడం వంటి అంశాల్లో డీసీసీబీ కీలక పాత్ర పోషిస్తోంది. నూతన సీఈవోగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ షఫీ ఉల్లా ఖాన్ ఆధ్వర్యంలో బ్యాంకు కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని అధికారులు, సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు. బ్యాంకు సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, సహకార సంఘాల పనితీరును మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆకాంక్షించారు.

**కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం**

బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ కుష్బూ గుప్తాను కలిసిన నూతన సీఈవో షఫీ ఉల్లా ఖాన్ పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహకార బ్యాంకు కార్యకలాపాలు, సేవలపై పరస్పరం చర్చించినట్లు తెలిసింది. నూతన సీఈవోకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

# తేనేటి రుచికరమైన టి కాఫీలతో జనాల మన్ననలు పొందుతున్న మహిళ "అడపా మమత"



- రుచికరమైన జ్యూస్‌లు సైతం అందిస్తున్న వైనం
- నగరంలో రోటరీ నగర్ వద్ద '

## కేఫ్' కు మరింత ఆదరణ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: రోజు రోజుకి జరుగుతున్న జీవన విధానంలో టి, కాఫీలు సర్వసాధారణమైనది. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కాఫీ టీ కేఫ్ లలో ప్రజలకు ఎంతో రుచికరమైన జ్యూసులు సైతం అందిస్తున్న గ్రీన్ కేఫ్ జనాలలో నాటుకున్న విత్తనం అని




చెప్పొచ్చు. నేటి రోజుల్లో టీ కాఫీ ప్రియులు ఎంతో ఉత్సాహంగా ఆనందంగా తీసుకుంటున్న టీ కేఫ్ లలో గ్రీన్ కేఫ్ ఖమ్మం పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ప్రీతికరంగా మారింది. నేటి పోటీ ప్రపంచంలో నిస్వార్థంగా నిలబడి ప్రజలకు అద్భుతమైన టి కాఫీ జ్యూస్ లను అందిస్తున్న గ్రీన్ కేఫ్ నగరంలో ఎంతో ప్రముఖ పేరుగా నిలబడింది. నగరం లోని రోటరీ నగర్ వద్ద 'గ్రీన్ కేఫ్' పేరుతో యువతి అడపా



మమత ప్రజల అభిరుచి తగ్గట్టు రక రకాల టీ, కాఫీలు, రుచికరమైన పండ్ల రసాలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతోంది. మంచి నాణ్యత ప్రమాణాలు, ఆహ్లాద కరమైన వాతావరణ నడుమ టీ కాఫీ ప్రియులు ఒక్కసారి వెళ్ళి ఆనందించాలని కోరుతున్నారు. ప్రజల అభిరుచి తగ్గట్టు అందించే 'గ్రీన్ కేఫ్' లో ఎవరైనా ఒకసారి టీ కాఫీ ప్రియులు రుచి చూడాలని నగర ప్రజలు సైతం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఆగస్టు 9 -- ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నిరసన దినంగా విజయవంతం చేయండి.

## రమణాల లక్ష్మయ్య తుడుం దెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-**

ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో స్థానిక పెన్షనర్ భవన్ లో అత్యవసర సమావేశం నిర్వహించారు. అనంతరం ఇల్లందు బస్టాండ్ వద్ద కొమరం భీం విగ్రహం ముందు ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవ నిరసన కరపత్రాలను, పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా రమణాల లక్ష్మయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 244వ అధికరణ ప్రకారం ఏర్పాటైన ఐదవ షెడ్యూల్ ల్లో, 1/70 చట్టం, పేసా చట్టం, అటవీ హక్కుల గుర్తింపు చట్టం--2006 వంటి చట్టాలు ఆదివాసీల రక్షణ కోసం ఉన్నప్పటికీ, 2006 అటవీ హక్కుల గుర్తింపు చట్టాన్ని చేర్పులు, మార్పులు చేసి 2022లో కొత్త చట్టాన్ని తెచ్చారని, ఈ చట్టం ప్రకారం పేసా చట్టాన్నీ అమలు కాకుండా గ్రామ సభల తీర్మానం లేకుండా ఈ చట్టం తో ప్రభుత్వం అనుకున్న విధంగా అటవీ సంపదను, ఖనిజ సంపదను, పోడు భూములకు పట్టాలు రాకుండా అటవీ గ్రామాలను తొలగించుటకు 2022లో చట్టాన్ని మార్పు చేయడం జరిగిందన్నారు. వాటి అమలులో తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతోందని, 2023 లో 1/ 70 చట్టాన్ని చేర్పులు, మార్పులు చేయాలని ఎర్రం శెట్టి సత్యనారాయణ సుప్రీంకోర్టులో కేసు వేశారని, ఈ కేస్ కు బలం చేకూర టానికి ఆంధ్ర, తెలంగాణలోని గిరిజనేతరులు 1700 మంది ఇంప్లీడ్ పిటిషన్ వేయడం జరిగిందని,ఒక ప్రక్కన సుప్రీంకోర్టులో 1/70 చట్టంపై కేసు నడుస్తుంటే, మరో ప్రక్క జీవో నెంబర్ 3, సుప్రీంకోర్టులో కొట్టుడు పోయిన తర్వాత ఆ జడ్జిమెంట్ ను ఆధారం చేసుకొని 2025 లో ఏజెన్సీ ప్రాంతంలో 100% సర్పంచులను ఏ విధంగా గిరిజనులకే కేటాయిస్తారని సవాల్ చేస్తూ గిరిజనేతర్లు సుప్రీంకోర్టుకు వెళ్లడం జరిగిందని, దీంతో పాటుగా 2000 సంవత్సరంలో జీవో నెంబర్ 3 పై మైదాన ప్రాంతానికి చెందిన గిరిజనేతరుడైన లీలా ప్రసాదు సుప్రీంకోర్టులో కేసు వేయగా సుమారు 20 సంవత్సరాల వరకు ఆదివాసీలు న్యాయపోరాటం చేసి 2020లో జీవో నెంబర్ 3 ని సుప్రీంకోర్టు కొట్టివేసిందని తెలిపారు. ఆదివాసి హక్కులు, చట్టాలు, భూములు, వనరులు గిరిజనేతరులు తొలగించుటకు కుట్రలు చేస్తుంటే అధికారులు వాళ్లకే మద్దతిస్తూ సాదా బైనామా పేరు తో ఏజెన్సీలో తెల్ల



కాగితాల మీద రాసుకున్న సీల్ డాక్యు మెంటుపై గిరిజనేతర్లకు పట్టాలిస్తుంటే, గిరిజనేతరులు ఆదివాసి భూములను అక్రమంగా దోచుకుంటుంటే, చట్టాలను తొలగిస్తుంటే, ఆదివాసులకు హక్కులు లేకుండా చేస్తుంటే ఇంకా ఏజెన్సీలో ఏమి మిగిలి ఉన్నదనీ, ఆవేదన చెందుతూ వారి హక్కుల కోసం వారి మనుగోడ కోసం భవిష్యత్తు కోసం ఆదివాసీలు, ఆగస్టు 9, ఆదివాసి దినోత్సవాన్ని ఎలా సంబరాలు ఎలా జరుపుకుంటారని వారు అన్నారు?.ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వం ఏమి అమలు చేస్తున్నదని పండగలు జరుపుకోవాలీ ? డీజేల ద్వారా, ఆదివాసి కళాకారులతో సాంస్కృతిక సంబరాలు, ర్యాలీలు, ఏమి సాధించామని పండగ చేసుకోవాలి? అందుకనే ఆదివాసి సంఘాలు, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ, ఈడబ్ల్యుసిఏ, ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నిరసన దినంగా పాటించాలని పిలుపు ఇవ్వడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో, ప్రతి జిల్లాలో నిరసన దినాన్ని పాటించాలని ఈ ర్యాలీలలో ప్రతి ఒక్కరు నల్లబ్యాడ్జీలు ధరించి, ఎలాంటి సంబరాలు జరుపు కోకుండా ఆదివాసి హక్కులు ,చట్టాలు అమలు చేయాలని డిమాండ్తో నినాదం చేస్తూ, వీలుంటే నల్ల జండాలను ఏర్పాటు చేసుకొని, టీ షర్టులను ఏర్పాటు చేసుకొని నిరసన తెలియజేయాలని ఆదివాసి ప్రజలకు, ఉద్యోగులకు, మహిళలకు, ప్రజాస్వామిక వాదులకు, విద్యార్థులకు వివిధ పార్టీలలో పని చేస్తున్నటు వంటి ఆదివాసి ప్రతినిధులకు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వట్టం కన్నయ్య (తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు); వర్స పుల్లయ్య; సూర్ణపాక రామారావు, కుంజ కుమార్, ఈసం కృష్ణ, ఎట్టి వీరభద్ర, వజ్జ నాగమయ్య,కల్తీ వీరభద్రం, కుంజ కృష్ణ (మాజీ సర్పంచ్) తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955